నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 14-10-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 57 పేజీలు:6 వెల: రూ.1/-

మిలటరీ బస్సులో పేలుడు.. 17 మంది సైనికులు దుర్మరణం

డమాస్కస్, అక్టోబర్ 13: సిరియాలో రాజధాని డమాస్కస్ ప్రాంతంలో మిలటరీ బస్సులో పేలుడు జరిగింది. పేలుడు కారణంగా పలువురు సైనికులు ప్రాణాలు కోల్పోయారని స్థానిక షామ్ ఎఫ్ఎం తెలిపింది. పేలుడు కారణంగా 17 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారని సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ తెలిపింది.

అయితే, పేలుడుకు గల కారణాలు తెలియరాలేదు.

ఇప్పటి వరకు ఏ సంస్థ పేలుడుకు బాధ్యత వహించలేదు. సిరియాలో దశాబ్ద కాలంగా కొనసాగుతున్న ఘర్షణల కారణంగా ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు.

తిరుగుబాటుదారుల నుంచి సిరియా ప్రభుత్వ దళాలు తిరిగి భూభాగాన్ని స్వాధీనం చేసుకోగలగా.. ప్రభుత్వ నియంత్రణలో ఉన్న డమాస్కస్, సిరియాలోని ఇతర ప్రాంతాల్లో ఘటనలు పెరుగుతున్నాయి.

మునుగోడు అభివృద్ధి సీఎం కేసీఆర్ తోనే సాధ్యం : మంత్రి తలసాని

హైదరాబాద్, అక్టోబర్ 13: సీఎం కేసీఆర్ నాయకత్వంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణలో జరుగుతున్నాయని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మునుగోడు నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నికల్లో బీ(టీ)ఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఖాయమని పేర్కొన్నారు. బీ(టీ)ఆర్ఎస్ ప్రభుత్వం చొరవతోనే మునుగోడు ప్రజలకు ఫ్లోరిన్ భూతం నుంచి శాశ్వత విముక్తి లభించిందని పేర్కొన్నారు. దశాబ్దాలుగా ఫ్లోరిన్‌తో ఇబ్బందులు పడి దివ్యాంగులుగా మారిన ప్రజల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు మిషన్ భగీరథ ద్వారా సురక్షిత మంచినీటి సరఫరాను సీఎం కేసీఆర్ అందజేస్తున్నారని కొనియాడారు. ఐబై సంవత్సరాల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ నల్గొండలో ఫ్లోరిన్ సమస్యను పరిష్కరించలేకపోయిందని ఆరోపించారు.

బీజేపీ ఎత్తుగడలు తెలంగాణలో పారవు : కర్నె ప్రభాకర్ కామెంట్

మునుగోడు , అక్టోబర్ 13: బీజేపీయేతర రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రభుత్వాలను కూలదోయడమే బీజేపీ పనిగా పెట్టుకుందని టీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఆరోపించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నామినేషన్ దాఖలు అనంతరం మీడియాతో మాట్లాడారు. దేశంలో అనేక రాష్ట్రాలలో ప్రజాప్రతినిధులపై ఈడీచే దాడులు చేయించి ప్రభుత్వాలను బీజేపీ కూలదోసిందని విమర్శించారు.అదే తరహాలో తెలంగాణలో ఎన్నికలకు తెరలేపిందని ఆరోపించారు.

బీజేపీ ఎత్తులు తెలంగాణలో పారబోవని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్న రాజగోపాల్ రెడ్డి కేంద్రం వద్ద కాంట్రాక్టుల కోసం వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బీజేపీలో చేరి ఉపఎన్నికకు కారణమయ్యారని దుయ్యబట్టారు.

మునుగోడు ప్రజలంతా టీఆర్ఎస్ వైపే ఉన్నారని, కూసుకుంట్ల భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని జోస్యం చెప్పారు. దేశంలోని 28 రాష్ట్రాల ప్రజలు తెలంగాణలో అమలవుతున్న పథకాలు కావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత బీఆర్ఎస్‌ను కూడా ఆశీర్వదించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.



మునుగోడును దత్తత తీసుకుంటా- మంత్రి కేటీఆర్

నల్లగొండ, అక్టోబర్ 13: ఎసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నామినేషన్ దాఖలు సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కేసీఆర్‌కు మునుగోడు కష్టం తెలుసన్నారు. 2006లో 32 మండలాలు తిరుగుతూ.. ఆయన స్వయంగా పాట రాశారన్నారు. చూడు చూడు నల్లగొండ.. గుండె నిండా ఫ్లోరైడ్ బండ అని పాట రాసిండు అన్నారు. శివన్నగూడెంలో నిద్రించి నాడు ఒక మాట ఇచ్చారు.. తాగునీటి మంత్రి జానారెడ్డి, సాగునీటి మంత్రి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి అయిండు.. ఏ ఒక్కరూ కూడా మంచి చేయలేదు.. తెలంగాణ ఏర్పడిన తర్వాత, మీ సమస్యను పరిష్కరిస్తామని చెప్పి, ఇచ్చిన హామీని నెరవేర్చారన్నారు. నల్లగొండ జిల్లాకు అనుకొని కృష్ణా నది వెళ్తున్నప్పటికీ, తాగు, సాగునీటి సమస్య పరిష్కరించలేదన్నరు.

రిజర్వాయర్లు కట్టలేదు.. తాగునీరు ఇవ్వలేదు.. ఇవాళ కేసీఆర్ ప్రభుత్వంలో చెర్లగూడెం, శివన్నగూడెం రిజర్వాయర్ కట్టి నీరు ఇవ్వబోతున్నామన్నారు. లక్ష్మణపల్లి రిజర్వాయర్ చేపట్టాం.. చెరువులను నింపుతున్నామని మంత్రి కేటీఆర్ అన్నారు. నవంబర్ 6 తర్వాత ప్రతి మూడు నెలలకొకసారి వచ్చి అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తానన్నారు. అభివృద్ధిలో అండగా ఉంటానన్నారు. రోడ్లను అభివృద్ధి చేస్తాను. నా మాట మీద విశ్వాసం ఉంచండి. తప్పకుండా అభివృద్ధిలో పయనిద్దాం. మునుగోడును అభివృద్ధిలో ముందంజలో ఉంచేందుకు కృషి చేద్దామని కేటీఆర్ పేర్కొన్నారు. లక్షా 13 వేల మందికి రైతుబంధు సాయం అందుతుందని మంత్రి కేటీఆర్ అన్నారు.

చేనేతకు మరణశాసనం రాసింది మోదీనే : మంత్రి కేటీఆర్

ప్రధాని నరేంద్ర మోదీతో పాటు మునుగోడు ఉప ఎన్నిక బీజేపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డిపై టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నామినేషన్ దాఖలు సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో కేటీఆర్ ప్రసంగించారు. చేనేత మీద పన్ను విధించిన మొట్టమొదటి ప్రధానమంత్రి, దుర్మార్గపు ప్రధాన మంత్రి మోదీనే. చేనేతకు మరణశాసనం రాసింది మోదీనే. ఆయన కంటే ముందున్న 14 మంది ప్రధానమంత్రులు చేయని దుర్మార్గాన్ని చేసి, చేనేతకు మరణ శాసనం రాశారు. ఈ రోజు చేనేత మీద 5 శాతం జీఎస్టీ విధించారు. చేనేత బంద్ అయిపోయే రోజును మోదీ తీసుకొస్త రు. ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ బోర్డును రద్దు చేశాడు. నేతన్నకు ఇచ్చే బీమా పథకాన్ని ఎత్తేశాడు.కేసీఆర్ మాత్రం చేనేత మిత్ర పేరుతో 40 శాతం సబ్సిడీ ఇస్తున్నారు. ఎన్నికలు రాగానే ఆగమాగం మాటలు చెబుతున్నారు. మునుగోడులో బీజేపీ గెలిస్తే.. ఈ నియోజకవర్గానికి రూ. 1000 కోట్లు ఇస్తానని అమిత్ షా చెప్పిండు అని రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతుండు. ఉప ఎన్నిక వచ్చిన చోటల్లా ఇదే మాట చెబుతారు. ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. పచ్చి మోసగాళ్లు బీజేపీ నాయకులు. కేవలం ఎన్నికల్లో గెలిచేందుకే దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నారు. రైతన్న, గీతన్న, నేతన్న కోసం పని చేసే నాయకుడిని గెలిపించుకుందాం. సాగునీటి ప్రాజెక్టులకు అడ్డం పడుతున్నారు. కృష్ణా జలాల్లో వాటా తేల్చడం లేదు. 811 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తమకు రావాల్సిన 575 టీఎంసీలు ఇవ్వాలని కోరాం. కానీ స్పందన లేదు. నీళ్లలో వాటా తేల్చకుండా చావగొడుతున్నారు. కేసీఆర్‌కు మంచి పేరు రాకుండా మోదీ ఆగం చేస్తున్నాడని కేటీఆర్ ధ్వజమెత్తారు.

కూసుకుంట్లను భారీ మెజార్టీతో గెలిపించాలి : మంత్రి ఎర్రబెల్లి

చండూరు, అక్టోబర్ 13: మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికల్లో పోటీచేస్తున్న బీ(టీ)ఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఓటర్లను కోరారు. ఉప ఎన్నికలో భాగంగా తనకు ఇన్‌చార్జ్‌గా అప్పగించిన మునుగోడు నియోజకవర్గం చండూరు 2, 3వ వార్డులలో ఇవాళ ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అందజేస్తున్న పథకాల గురించి ప్రజల నుంచి అడిగి తెలుసుకున్నారు.

ఆసరా పింఛన్లు అందుతున్నాయా అని వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి పెద్దన్న మాదిరిగా అండగా నిలుస్తున్న కేసీఆర్‌కు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని, మునుగోడు ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి అధికార పార్టీ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం జరుగుతున్న ఉప ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. మంత్రి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాలకుర్తి నియోజకవర్గం నుంచి ప్రచారం కోసం వచ్చిన నాయకులు ఉన్నారు.

పదో తరగతి పరీక్షలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 13: రాష్ట్రంలో పదో తరగతి పరీక్షల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విద్యా సంవత్సరం కూడా 11 పేపర్లకు బదులుగా 6 పేపర్లే నిర్వహించాలని విద్యాశాఖ ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనలకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

కరోనా మహమ్మారి వ్యాప్తి కారణంగా 2021లో 11 పేపర్లకు బదులుగా 6 పేపర్లకు కుదిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఆ ఏడాది కరోనా ఉధృతి కారణంగా పరీక్షలు నిర్వహించడం వీలు కాలేదు. ఇక 2022లో విద్యాశాఖ టెన్త్ పరీక్షలు నిర్వహించింది. అప్పుడు 6 పేపర్లకు కుదించి పరీక్షలు నిర్వహించారు. మళ్లీ తాజాగా 2023 లోనూ 6 పేపర్లకే పరీక్షలు నిర్వహించేందుకు అనుమతి ఇచ్చింది ప్రభుత్వం.

గతంలో తెలుగు, ఇంగ్లీష్, గణితం, సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రం సబ్జెక్టులను రెండు పేపర్లుగా నిర్వహించేవారు. ఇక హిందీ సబ్జెక్ట్‌కు ఒకే పరీక్ష నిర్వహించేవారు. కరోనా కారణంగా 11 పేపర్లకు బదులుగా 6 పేపర్లకే కుదించారు.

కర్నూలు, నంద్యాల జిల్లాల్లో భారీ వర్షం.. నీట మునిగిన పంటలు

అమరావతి: అక్టోబర్ 13:కర్నూలు, నంద్యాల జిల్లాలో భారీ వర్షాలు కురిసాయి. బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం తెల్లవారుజామున వరకు ఉమ్మడి జిల్లాలో వివిధ ప్రాంతాల్లో కురిసిన వర్షాల మూలంగా వాగులు వంకలు పొంగిపొర్లాయి. పలు ప్రాజెక్టులు నిండుకున్నాయి. దీంతో చాలా చోట్ల పంటలు నీట మునిగాయి. మరోవైపు కురిసిన వర్షాల మూలంగా ఉమ్మడి జిల్లాలో పలు ప్రాజెక్టులకు వరద నీరు చేరుకుంది. దీంతో నిండుకున్న ప్రాజెక్టుల నుంచి నీటిని దిగువకు విడుదల చేశారు.

అవుకులో నీట మునిగిన పంటలు

అవుకు మండలంలో రాత్రి కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఎత్తిపోత ద్వారా అవుకు రిజర్వాయర్ కు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. కునుకుంట్ల గ్రామంలో ఎస్సీ కాలనీలోని ఇళ్ళలోకి నీరు చేరింది. వర్షపు నీరు వందలాది ఎకరాల ను ముంచెత్తింది. ముఖ్యంగా పొగాకు, మిరప, పత్తి, జొన్న పంటల నష్టం వాటిల్లింది. కొండమీద గ్రామాలలో రాకపోకలు నిలిచిపోయాయి.

గాజుల దిన్నె నుంచి నాలుగు గేట్ల ద్వారా నీటి విడుదల

కర్నూలు జిల్లాలో భారీ వర్షం మూలంగా గాజులదిన్నె ప్రాజెక్ట్ కు వర్షనీరు వచ్చి చేరుకుంది. దీంతో ప్రాజెక్టుకు చెందిన 4 గేట్లు ఎత్తి 20వేల క్యూసెక్కుల నీటిని హంద్రి నదిలోకి విడుదల చేశారు. గాజులదిన్నేకు ఇన్ ప్లో 21వేల క్యూసెక్కుల నీరు వస్తుండగా,

20 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదలవుతుంది. హంద్రి నది దిగువ ప్రాంతాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు జారీ చేశారు.

అన్ని టీచింగ్ ఆస్పత్రుల్లో బ్రెయిన్ డెడ్ నిర్ధారణ ప్రక్రియ జరగాలి : మంత్రి హరీశ్‌రావు

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని టీచింగ్ ఆస్పత్రుల్లో బ్రెయిన్ డెడ్ నిర్ధారణ ప్రక్రియ జరిగేలా చర్యలు చేపట్టాలని వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఆదేశించారు. జీవన్ దాన్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవయవ మార్పిడి శస్త్ర చికిత్సలు పెరగాల్సిన అవసరం ఉందన్నారు. నిమ్స్‌లో వ్యాధి నిర్ధారణ పరీక్ష ఫలితాలు సాధ్యమైనంత త్వరగా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బెడ్ ఆక్యుపెన్సి రేటు 100 శాతానికి పెంచాలన్నారు. పీడియాట్రిక్ పాలియేటివ్ సేవల్లో మనం దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. అడల్ట్ పాలియేటివ్ కేర్ సేవలను అద్భుతంగా అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ రాష్ట్రాల్లో అనుసరిస్తున్న ఉత్తమ విధానాలపై అధ్యయనం చేయాలన్నారు. నిమ్స్, ఎంఎన్‌జే ఆస్పత్రుల పని తీరుపై మంత్రి హరీశ్‌రావు నెలవారి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ? అన్ని టీచింగ్ ఆసుపత్రుల్లో బ్రెయిన్ డెడ్ నిర్ధారణ ప్రక్రియ జరిగేలా చూసి, జీవన్ దాన్ ద్వారా ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవయవ మార్పిడి శస్త్ర చికిత్సలు పెరిగేలా చర్యలు తీసుకోవాలి. జిల్లాల్లో ప్రమాద వశాత్తూ బ్రెయిన్ డెడ్ అయిన పేషంట్ల బ్రెయిన్ డెడ్ నిర్ధారణ ప్రక్రియ, ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరపక పోవడం వల్ల, ఆ పేషంట్ అవయవాలు ప్రాణ దానానికి అవకాశం లేకుండా పోతున్నాయి. ఒక వేళ జిల్లాలోని టీచింగ్ ఆస్పత్రుల్లోనే బ్రెయిన్ డెడ్ నిర్ధారించగలిగితే, అవయవాలు సేకరించి, అవసరం ఉన్నవారికి శస్త్ర చికిత్స జరిపి మార్పిడి ద్వారా ప్రాణం కాపాడటం సాధ్యం అవుతుంది. దీనిపై సెక్రెటరీ రిజ్వీ, డీఎంఈ రమేష్ రెడ్డి, టివీవీపీ కమిషనర్ అజయ్ కుమార్, నిమ్స్ డైరెక్టర్ మనోహర్‌లు అధ్యయనం చేయాలి. త్వరలో జిల్లాల్లో బ్రెయిన్ డెడ్ నిర్ధారణ పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సాధారణంగా బ్రెయిన్ డెడ్ అయిన పేషంట్ నుండి కార్నియా, గుండె, కాలేయం, లంగ్స్, కిడ్నీలు సేకరించి, జీవన్ దాన్‌లో రిజిస్టర్ అయి ఏళ్ల కాలం నుండి ఎదురు చూస్తున్న వారికి అవయవ మార్పిడి చేసి ప్రాణం కాపాడవచ్చు. ఒక్కరి నుండి సేకరించిన అవయవాలు ఐదుగిరి ప్రాణాలు నిలబెడతాయన్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు నిమ్స్‌లో 70 అవయవ మార్పిడులు జరిగాయి. గత ఏడాది వంద జరిగాయి.ఈ ఏడాది కూడా వందకు పైగా అవయవ మార్పిడి జరిగేలా పని చేయాలని కోరుతున్నానని హరీశ్‌రావు పేర్కొన్నారు.

బెడ్ ఆక్యుపెన్సీ వంద శాతం పెరగాలి.. అందుబాటులో ఉండాలని హరీశ్‌రావు ఆదేశించారు. నిమ్స్ బెడ్ ఆక్యుపెన్స్ 77 శాతం ఉంది. ఇది చాలా తక్కువ. ఒకపక్క బెడ్స్ లేవని అంటూనే, ఇక్కడ 27 శాతం బెడ్స్ ఖాళీగా ఉన్నట్లు రిపోర్టులో ఎలా పేర్కొన్నారు. బెడ్ ఆక్యుపెన్సీ పెంచాలి. వంద శాతం పెరగాలని హరీశ్‌రావు ఆదేశించారు.

క్యాన్సర్ తీవ్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో క్యాంపులు పెట్టాలి..

రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 83 డయాలసిస్ సెంటర్‌లలో పనితీరును నిమ్స్, గాంధీ, ఉస్మానియా ఆస్పత్రుల నెఫ్రాలజీ విభాగం పర్యవేక్షించి మంచి సేవలు అందించేలా చూడాలన్నారు. ఎంఎన్‌జే అధ్వర్యంలో నడుస్తున్న మొబైల్ స్క్రీనింగ్ క్యాంప్స్ జిల్లాల్లో ఎక్కువగా జరగాలి. క్యాన్సర్ తీవ్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో క్యాంప్‌లు పెట్టాలి. వారానికి 3 క్యాంపులు నిర్వహించి క్యాన్సర్ వ్యాధిగ్రస్థులను గుర్తించి చికిత్స అందించాలని మంత్రి సూచించారు. ఇటీవల ప్రారంభించిన మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు పూర్తిగా వినియోగించాలి. అవసరమైన పరికరాలు కొనుగోలు చేయాలి. 300 పడకల కొత్త బ్లాక్ పనులు దాదాపుగా పూర్తి అయిన నేపథ్యంలో ఫర్నీచర్, పరికరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని హరీశ్‌రావు సూచించారు.

పిడియాట్రిక్ పాలియేటివ్‌లో మనం దేశానికే ఆదర్శం..

ఎంఎన్‌జేలో ఏర్పాటు చేసిన పిడియాట్రిక్ పాలియేటివ్ విషయంలో మనం దేశానికే ఆదర్శంగా ఉన్నాం. అడల్ట్ పాలియేటివ్ కేర్ విభాగంలో మరో 50 పడకలు అందుబాటులోకి వచ్చాయి. ఇవి కాకుండా రాష్ట్రంలో 33 పాలియేటివ్ కేర్ సెంటర్లు ఉన్నాయి. వీటి ద్వారా అవసాన దశలో ఉన్నవారికి మెరుగైన సేవలు అందించాలి. ఈ విషయంలో ఉత్తమ సేవలు అందిస్తున్న రాష్ట్రాల్లో అధ్యయనం చేసి నూతన విధానం రూపొందించాలి. వైద్య ఆరోగ్య వ్యవస్థను పటిష్టం చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని విధాలా సహకారం అందిస్తున్నారు కాబట్టి అందరం బాగా కృషిచేసి ప్రజలకు మంచి వైద్య సేవలు అందిద్దాం అని కోరుతున్నాను అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

ఈ సమీక్షలో వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వి, డీఎంఈ రమేష్ రెడ్డి, కమిషనర్ శ్వేతా మహంతి, ఆరోగ్య శ్రీ సీఈవో విశాలాచ్చి, నిమ్స్, ఎంఎన్‌జే డైరెక్టర్లు, అన్ని విభాగాల హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

ఆప్ గుజరాత్ చీఫ్ అరెస్ట్‌పై భగ్గుమన్న పటేల్ వర్గీయులు : కేజ్రీవాల్

న్యూఢిల్లీ, అక్టోబర్ 13: : ప్రధాని నరేంద్ర మోదీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని గుజరాత్ చీఫ్ గోపాల్ ఇతలియను పోలీసులు నిర్బంధించడంపై ఢిల్లీ సీఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. గోపాల్ ఇతలియ అరెస్ట్ పట్ల గుజరాత్‌లోని పటేల్ వర్గీయుల్లో తీవ్ర ఆగ్రహం పెల్లుబుకుతున్నదని కేజ్రీవాల్ పేర్కొన్నారు. మరోవైపు ఆప్ నేత రాఘవ్ చద్దా గోపాల్ ఇతలియ అరెస్ట్‌ను ఖండించారు. గోపాల్ సర్దార్ పటేల్ వారసుడని, ఆయనకు జైలు అంటే భయం లేదని స్పష్టం చేశారు. ప్రధాని మోదీపై గోపాల్ ఇతలియ చేసిన అభ్యంతరకర, దిగ జారుడు వ్యాఖ్యలు లింగ సమానత్వా నికి విరు ద్ధంగా ఉన్నాయని జాతీయ మహిళా కమీషన్ (ఎన్‌సీ డబ్ల్యూ) చీఫ్ రేఖా శర్మ సమన్లు జారీ చేశారు. ఎన్‌సీ డబ్ల్యూ ఎదుట గోపాల్ ఇతలియ గురు వారం మధ్యాహ్నం హాజరు కాగా, కార్యాలయం వెలుపల ఆప్ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. ఈ క్రమంలో ఢిల్లీ పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. కాగా, తనను జైలులో పెడతామని ఎన్‌సీ డబ్ల్యూ చీఫ్ హెచ్చరిస్తోందని.. పటేల్ వర్గీయులను జైళ్లలో నిర్బంధించడం కన్నా మోదీ ప్రభుత్వం ఇంకేం ఇస్తుందని ఆప్ నేత గోపాల్ ఇతలియ వ్యాఖ్యానించారు. పటేల్ వర్గాన్ని బీజేపీ ద్వేషిస్తోందని, తాను సర్దార్ పటేల్ సంతతికి చెందిన వాడినని, జైళ్లకు భయపడనని అన్నారు.

చరిత్రలో నేటినిజం





అణ్వాయుధ వినియోగం దిశగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం

ఉక్రెనియన్ రహస్య సేవల విభాగం నేతృత్వంలో ఉగ్రవాద దాడి జరిగిందని, ఈ దాడిలో రష్యాకు చెందిన అతి ముఖ్యమైన క్రీమియన్ ప్రాంత అతి ముఖ్యమైన రవాణా వారధి విధ్వంసం పాలు కావడంతో పుతిన్ సేనలు ఉక్రెయిన్ పై ప్రతీకార జ్వాలలు, ఆగ్రహావేశంతో ఊగిపోతున్నాయి. ఈ ఉగ్రవాద దాడిలో వారధి విధ్వంసం కావడంతో రష్యా, క్రీమియన్ ప్రాంతాల మధ్య రవాణా మార్గ క్రీమియన్ వారధి నాశనం అయిపోయింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపణల ప్రకారం ఉక్రెయిన్‌ను, ముఖ్యంగా రాజధాని కీవ్ నగరాన్ని సర్వనాశనం చేయడానికి పుతిన్ కుట్ర పన్నుతున్నారని అంటున్నారు. అక్టోబర్ 10, 2022న రష్యా బలగాలు ప్రతీకారంతో మూకుమ్మడిగా ఉక్రెయినియల్ రాజధాని కీవ్ నగరంతో పాటు పలు ఇతర నగరాలపై ముప్పేట లాంగ్ రేంజ్ మెసైల్స్ దాడులు చేయడంతో నివాస ప్రాంతాలు విధ్వంసంతో పాటు కనీసం 8 మంది మరణించారని, అనేకులు గాయపడ్డారనే వార్తలు ప్రపంచ మానవాళిని ఆందోళనలకు గురి చేస్తున్నది. ఉక్రెయిన్ దేశ ఎనర్జీ, కమ్యూనికేషన్ మౌళిక వనరుల విధ్వంసమే లక్ష్యంగా దాదాపు 83 రష్యా మెసైల్స్ దాడులు ఏకకాలంలో జరిగాయని, వీటిలో 41 మెసైల్స్‌ను కూల్చి వేశామని ఉక్రెయిన్ తెలుపుతున్నది.

సుదీర్ఘ పోరు – మౌళిక వనరులు, ప్రాణ నష్టం:

24 ఫిబ్రవరి 2022న ప్రారంభమై దాదాపు ఏడున్నర నెలలుగా రష్యా ఉక్రెయిన్ యుద్ధం రోజు రోజుకు తీవ్రరూపం దాల్చుతూ ప్రమాదకర స్థాయికి చేరడం చూస్తున్నాం. ఈ యుద్ధంతో పలు ప్రపంచ దేశాలు రెండు గ్రూపులుగా విడిపోయి యుద్ధం కొనసాగడానికి ఆజ్యం పోస్తున్నాయి. ఉక్రెయిన్ రష్యా యుద్ధంతో ప్రపంచ మానవాళి జీవనోపాధి పెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. ప్రపంచవ్యాప్తంగా 1.6 బిలియన్ల ప్రజలు ప్రభావితం కావడం జరుగుతున్నది. దాదాపు 1.2 బిలియన్ల ప్రజలు ఆహారం, శక్తి, ఆర్థిక ప్రతికూలతలను ఎదుర్కొంటున్నారని తెలుస్తున్నది. మిలియన్ల ఉక్రెయియన్లు గృహాలను వదిలి పోవడం, పలు దేశాల సామాన్య జనులు ఆహార కొరత, నీటి ఎద్దడి, ఆరోగ్య వసతుల లేమి, అత్యవసరాల పంపిణీ తెగిపోవడా లాంటి పలు సమస్యల వలయంలో చిక్కుకున్నారని తెలుస్తున్నది. ఉక్రెయిన్ నుంచి ఇతర దేశాలకు సరుకుల రవాణా తెగిపోవడంతో పలు దేశాలు దీనస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ తీవ్ర యుద్ధంతో ఉక్రెయిన్‌లో పౌరులకు హాని, అసంఖ్యాక సామాన్య జనం అత్యవసరాలకు దూరం అయ్యారు. ఈ యుద్ధంలోప6 మిలియన్లు నిరాశ్రయులు కావడం, 13,000 మంది పౌరులు గాయపడడంతో పాటు 5,500 వరకు ఉక్రెనియన్లు మరణించి ఉంటారని తెలుస్తున్నది. ఆగస్టు 2022 నాటికి 6.6 మిలియన్ల పిల్లలు, పెద్దలు నిర్వాసితులుగా యూరోప్ దేశాలైన పోలాండ్, హంగేరీ, రొమేనియా, స్లొవేకియా, మోల్డోవా లాంటి పొరుగు దేశాలకు వలస వెళ్లడం జరిగింది. ఉక్రెయిన్ దేశం పెద్ద ఆహార ధాన్యాల సరఫరా కేంద్రంగా గుర్తించబడింది. యుద్ధం కారణంగా ఉక్రెయిన్ సముద్ర/గగనతల రవాణా ఎగుమతులు ఆగిపోయి 400 మిలియన్ల ప్రజలు ఆకలి కేకలతో కాలం గడుపుతున్నారు. ఈస్ట్ ఆఫ్రికా, మిడిల్ ఈస్ట్, సెంట్రల్ అమెరికా దేశాలు యుద్ధం మూలంగా కరువును ఎదుర్కొంటున్నాయి.

ప్రపంచ దేశాలపై యుద్ధ దుష్ప్రభావం:

ఉక్రెనియన్ జరోరిజియా న్యూక్లియర్ ప్లాంట్‌ను ఆక్రమించిన రష్యా ఆ ప్రదేశానికి సమీపంగా సైనిక పోరు జరుపుతుండడం ప్రమాదకరంగా మారవచ్చని హెచ్చరిస్తున్నారు. ఈ అణు కేంద్రంపై దాడి జరిగితే తీవ్ర మానవ పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని అంటున్నారు. ఉక్రెయిన్ యుద్ధ శరణార్థులతో పాటు అఫ్ఘానిస్థాన్, ఇథియోపియా, కాంగో, యెమెన్, సిరియా లాంటి దేశాల శరనార్థుల పట్ల మానవీయ చేతులు ముందుకు సాగాల్సి ఉంది. మానవీయ కోణంలో యుద్ధ శరనార్థులకు కనీస ఆర్థిక సహాయం, అత్యవసరాల పంపిణీ, ఆరోగ్య సేవలు, పిల్లల సంరక్షణ, లింగ ఆధార అత్యాచారాల కట్టడి, మహిళ రక్షణ, ఆహార పంపిణీ శృంఖలాల పునరుద్ధరణ లాంటి సేవలు చేయడానికి సమాజం ముందుకు రావాలి. ఈ యుద్ధంతో యుద్ధ ప్రాంత పర్యావరణ విధ్వంసం, పేదల శ్రమ దోపిడీ, ఆర్థిక కుదుపులు, సరుకుల ధరల పెరుగుదల, ఆహార ధాన్యాల కొరత, ముడి చమురు ధరల పెరుగుదల, వంట నూనెల కొరత, ద్రవ్యోల్బణంపై దుష్ప్రభావం, స్టాక్ మార్కెట్ పతనం, బంగారం/వెండి ధరలు పెరగడం లాంటి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ఈ యుద్ధంతో ఉక్రెయిన్‌తో పాటు రష్యాకు కూడా తీవ్ర నష్టం జరుగుతున్నది. రష్యా కరెన్సీ కనిష్ట స్థాయికి పడిపోవడంతో పాటు దాదాపు 66 శాతం ముడి చమురును అమ్ముకోలేదని దుస్థితికి చేరిందని తెలుస్తున్నది. రష్యా చమురును వ్యతిరేకిస్తున్న అమెరికా, యూరోప్ దేశాలు కఠిన ఆంక్షలు విధించడంతో రష్యా తీవ్ర సంక్షోభాలను ఎదుర్కొంటున్నది. రోజు రోజుకు ముదురుతున్న యుద్ధ మేఘాలు మూడో ప్రపంచ యుద్ధ దిశగా అడుగులు వేయడం, పుతిన్ చేతుల్లో అణ్వాయుధాల విన్యాసాలు జోరందుకుంటున్నాయి. ఉక్రెయిన్ దేశంలో ఉత్పత్తిరంగం కుంటుపడడం, వ్యవసాయం మూలకు పడడం, శ్రామికులు బజార్‌న పడడం, పరిశ్రమలు ధ్వంసం కావడం, రవాణాకు ఆటంకాలు కలగడం లాంటి సమస్యలు వెంటాడుతున్నాయి.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ఎంపీ నామా నాగేశ్వరరావుకి వినతి పత్రం

ఖమ్మం, అక్టోబర్ 13 (నేటినిజం ప్రతినిధి) :అఖిల భారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా వారి ఆధ్వర్యంలో ఖమ్మంఎంపీ టిఆర్ఎస్ పార్టీ లోక్ సభపక్ష నేత నామా నాగేశ్వరరావు ని హైదరాబాదులో వారి నివాసంలో అఖిల భారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా గొర్రెలు మేకల పెంపకం దారుల సహకార సంఘం చైర్మన్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనరసయ్య యాదవ్, యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రియాదవ్ లు పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిసి ఖమ్మం జిల్లా యాదవుల సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రధాన సమస్య అయినటువంటి రెండో విడత గొర్రెల పంపిణీ ఖచ్చితంగా నగదు బదిలీ రూపేణా జరగాలని వారు ఎంపీ ని కోరడం జరిగింది. ఈ విషయంపై వారు స్పందిస్తూ ఖచ్చితంగా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్తానని వారికి ఎంపి నామా నాగేశ్వరరావు హామీ ఇవ్వడం జరిగింది.

స్వరాజ్యం పెద్దకర్మకు హాజరైన ఎమ్మెల్యే రాములు నాయక్

ఖమ్మం, అక్టోబర్ 13 (నేటినిజం ప్రతినిధి): వైరా పట్టణం 13వ వార్డులో నివాసం ఉంటున్న సీనియర్ నాయకులు ధూళిపాళ్ల నాగేశ్వరావు తల్లి స్వరాజ్యం ఇటీవలే మృతి చెందింది. ఈ సందర్భంగా బుధవారం కమ్మవారి కల్యాణ మండపంలో వారి కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన దశదిన కర్మ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి హాజరై వారి చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని నింపి ఆ దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు రాష్ట్ర మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మునిసిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, జిల్లా దిశ కమిటీ సభ్యులు కట్టా కృష్ణఅర్జున్ రావు, మార్కెట్ చైర్మన్ బీడీకే రత్నం, ఎంపీపీ వేల్పుల పావని, జడ్పిటిసి సంబూరి కనకదుర్గ, జడ్పీకోఆప్షన్ షేక్ లాల్ మహమ్మద్, తదితరులు ఉన్నారు.



గృహసంబంధి ఎల్ పిజిలో నష్టాలకుగాను పిఎస్ యు ఒఎమ్‌సిలకు 22,000 కోట్ల రూపాయలను ఒక సారి గ్రాంటు రూపంలో ఇచ్చేందుకు ఆమోదం తెలిపిన మంత్రిమండలి

న్యూఢిల్లీ, అక్టోబర్ 13: సార్వజనిక రంగం లోని మూడు చమురు మార్కెటింగ్ కంపెనీల కు (పిఎస్ యు ఒఎమ్ సి లు) 22 వేల కోట్ల రూపాయల ఒక సారి గ్రాంటు రూపం లో ఇవ్వాలంటూ పెట్రోలియం మరియు సహజ వాయు మంత్రిత్వ శాఖ తీసుకు వచ్చిన ప్రతిపాదన కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న ఈ రోజు న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది.

ఈ గ్రాంటు ను ఇండియన్ ఆయిల్ కార్పొరేశన్ లిమిటెడ్ (ఐవోసీఎల్) కు భారత్ పెట్రోలియం కార్పొరేశన్ లిమిటెడ్ (బిపిసిఎల్) కు మరియు హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేశన్ లిమిటెడ్ (హెచ్ పిసిఎల్) కు మధ్య వంపిణీ చేయడం జరుగుతుంది.

ఈ ఆమోదం ద్వారా పిఎస్ యు ఒఎమ్ సిల కు ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ పట్ల వాటి వచన బద్ధత ను కొనసాగించడంలో తోడ్పాటు లభించనుంది. దీనితో గృహసంబంధి ఎల్ పిజి సరఫరాల లో ఎటువంటి అంతరాయం ఎదురవదు; మేక్ ఇన్ ఇండియా ఉత్పాదన ల కొనుగోలు కు సమర్థన కూడా లభించగలదు.

గృహ సంబంధి ఎల్ పిజి సిలిండర్ లను ఐఒసిఎల్, బిపిసిఎల్, హెచ్ పిసిఎల్ వంటి సార్వజనిక రంగం లోని చమురు మార్కెటింగ్ కంపెనీ ల ద్వారా వినియోగదారుల కు హేతుబద్ధమయిన ధరల కు సరఫరా చేయడం జరుగుతున్నది.

2020వ సంవత్సరం జూన్ మొదలుకొని 2022 జూన్ మధ్య కాలం లో ఎల్ పిజి యొక్క అంతర్జాతీయ ధర ల లో దాదాపు గా 300 ల శాతం పెరుగుదల నమోదైంది. ఏమైనప్పటికీ, వినియోగదారులకు అంతర్జాతీయ ఎల్ పిజి ధరల లో హెచ్చు తగ్గు ల ప్రభావం భారీ నుండి రక్షణ ను కల్పించడం కోసం గృహ సంబంధి ఎల్ పిజి ధరల లో ఈ వృద్ధి ని పూర్తి స్థాయి లో బదలాయించడం జరుగలేదు. తదనుగుణంగా పైన ప్రస్తావించిన కాలం లో స్వదేశీ ఎల్ పిజి ధర ల లో 72 శాతం మాత్రమే పెరుగుదల చోటు చేసుకొంది. దీనితో ఈ ఒఎమ్ సి లకు భారీ నష్టాలు వచ్చాయి.

ఈ నష్టాల ను చవిచూసినప్పటికీ, మూడు పిఎస్ యు ఒఎమ్ సి లు దేశం లో ఈ నిత్యావసర వంట సంబంధి ఇంధనం తాలూకు సరఫరా లు నిరంతరాయం గా కొనసాగేటట్లు శ్రద్ధ ను తీసుకొన్నాయి.

పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో బిల్డ్, ఆపరేట్ మరియు ట్రాన్స్‌ఫర్ విధానంలో కాండ్లా వద్ద గల్ఫ్ ఆఫ్ కచ్ వెంబడి మల్టీపర్పస్ కార్గో (కంటైనర్/లిక్విడ్ కాకుండా) బెర్త్ అభివృద్ధికి కేబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబర్ 13: పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో బిల్డ్, ఆపరేట్ మరియు ట్రాన్స్‌ఫర్ విధానంలో కాండ్లా వద్ద గల్ఫ్ ఆఫ్ కచ్ వెంబడి మల్టీపర్పస్ కార్గో (కంటైనర్/లిక్విడ్ కాకుండా) బెర్త్ అభివృద్ధికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈ రోజు సమావేశం అయిన కేంద్ర మంత్రివర్గ ఆర్థిక వ్యవహారాల కమిటీ ఆమోదం తెలిపింది. ప్రాజెక్టు నిర్మాణానికి 2,250.64 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. మొత్తం ఖర్చులో 1719.22 కోట్ల రూపాయలను మల్టీపర్పస్ కార్గో అభివృద్ధికి ఏర్పాటైన సంస్థ (బెర్తు వెంబడి డ్రెడ్జింగ్ పనులు, టర్నింగ్ సర్కిల్, అప్రోచ్ ఛానల్ పనులు), మిగిలిన 531.42కోట్లరూపాయలను సాధారణ వినియోగదారు యాక్సెస్ ఛానల్ నిర్మాణం, మూలధన డ్రెడ్జింగ్ మరియు సాధారణ వినియోగదారు రహదారి నిర్మాణం కోసం రాయితీ సంస్థ (దీన్ దయాల్ పోర్ట్ అథారిటీ) సమకూరుస్తాయి.

నిర్మాణం పూర్తైన తర్వాత భవిష్యత్ బహుళార్థసాధక కార్గో (కంటైనర్/లిక్విడ్ కాకుండా) అవసరాలను తీర్చడానికి ఈ బెర్తు ఉపయోగపడుతుంది. 2026 నాటికి రవాణా అవసరాలు 2.85 ఎంఎంటీపీఏ వరకు మరియు 2030 నాటికి 27.49 ఎంఎంటీపీఏ వరకు ఉంటాయని అంచనా. కాండ్లా వద్ద గల్ఫ్ ఆఫ్ కచ్ వెంబడి ట్యూన్ టెక్రా వద్ద మల్టీపర్పస్ కార్గో (కంటైనర్/లిక్విడ్ కాకుండా) బెర్తును అభివృద్ధి చేయడం వల్ల ఉత్తర భారతదేశం (జమ్మూ కాశ్మీర్ ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ మరియు రాజస్థాన్ రాష్ట్రాలు)లో ఉన్న విస్తారమైన లోతట్టు ప్రాంతాలకు కంటైనర్ టెర్మినల్ అందుబాటులోకి వస్తుంది. ఈ ప్రాజెక్టు వ్యూహాత్మక ప్రయోజనాలు అందించడంతో పాటు కాండ్లా రేవు సామర్థ్యాన్ని పెంచుతుంది. ప్రాంత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి, నూతన ఉపాధి అవకాశాలు కల్పించడానికి దోహదపడుతుంది.

ఎంపిక చేసిన సంస్థ బీఓటీ పద్ధతిలో ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపడుతుంది. అయితే, దీన్ దయాల్ పోర్ట్ అథారిటీ సాధారణ వినియోగ సౌకర్యాలను అభివృద్ధి చేస్తుంది.

ప్రాజెక్టు వివరాలు:

అంతర్జాతీయ పోటీ బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా ఎంపిక నిర్మాణ సంస్థను ఎంపిక చేయడం జరుగుతుంది. ప్రైవేట్ డెవలపర్/బిల్డ్ ఆపరేట్ ఉ ట్రాన్స్‌ఫర్ (బీఓటీ) ప్రాతిపదికన ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేయాలి. రాయితీ పొందే సంస్థ (ప్రైవేట్ డెవలపర్/ బీఓటీ ఆపరేటర్) ఒప్పందం ప్రకారం ప్రాజెక్ట్ రూపకల్పన, ఇంజనీరింగ్, ఫైనాన్సింగ్, సేకరణ, అమలు, ప్రారంభం, నిర్వహణ బాధ్యతలు నిర్వర్తిస్తుంది. ఈ ఒప్పందాన్ని రాయితీ అధికారం గల సంస్థ (దీనదయాళ్ పోర్ట్) అమలు చేస్తుంది. గుర్తించిన సరుకుల రవాణా, నిర్వహణకు గుత్తేదారు 30 సంవత్సరాల కాలానికి బాధ్యత వహిస్తాడు. . సాధారణ యాక్సెస్ ఛానల్ మరియు సాధారణ వినియోగదారు రహదారి వంటి సాధారణ సహాయక మౌలిక సదుపాయాలకు రాయితీ అథారిటీ (దీనదయాళ్ పోర్ట్) బాధ్యత వహిస్తుంది.

ఒకేసారి నాలుగు నౌకలను నిర్వహించడానికి ఆఫ్-షోర్ బెర్తు సౌకర్యం, అనుబంధ సౌకర్యాల కల్పన కోసం రూ.1,719.22 కోట్ల వ్యయంతో ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపడతారు. సంవత్సరానికి 18.33 మిలియన్ టన్నుల నిర్వహణ సామర్థ్యాన్ని ప్రాజెక్టు కలిగి ఉంటుంది.

తొలుత 1,00,000 డెడ్‌వెయిట్ టన్నేజ్ (ఆచి) సామర్థ్యం కలిగే 15 ఏం డ్రాఫ్ట్ నౌకల రవాణా అవసరాలను ప్రాజెక్టు తీరుస్తుంది. దీనికోసం 15 ఎం డ్రాఫ్ట్‌తో రాయితీ అథారిటీ ఛానెల్ నిర్మాణానికి అవసరమైన సౌకర్యాలు కల్పించి నిర్వహిస్తుంది.ఒప్పందం అమలులో ఉండే కాలంలో 18 మీటర్ల డ్రాఫ్ట్ కలిగిన నౌకల రాకపోకల కోసం బెర్తులను లోతు చేయడం, టర్నింగ్ సర్కిల్ వెడల్పు చేయడం లాంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు నిర్మాణ సంస్థ స్వేచ్ఛ కలిగి ఉంటుంది. రెండు సంస్థలు అవగాహనకు వచ్చి వ్యయ భాగస్వామ్యం, ఇతర సంబంధిత అంశాలపై ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత మాత్రమే అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాల్సి ఉంటుంది. అధిక ఆటుపోట్ల సగటు పెరుగుదల ప్రకారం, రాయితీదారు కు అందుబాటులో ఉంచబడే యాక్సెస్ ఛానెల్ డ్రాఫ్ట్ గరిష్ట డ్రాఫ్ట్‌గా పరిగణించబడుతుంది.

నేపథ్యం

భారతదేశంలో పన్నెండు ప్రధాన ఓడరేవులలో ఒకటిగా దీనదయాళ్ ఓడరేవు ఉంది. గుజరాత్ రాష్ట్రంలోని కచ్ గల్ఫ్‌లో భారతదేశం పశ్చిమ తీరంలో దీనదయాళ్ ఓడరేవు ఉంది. ఉత్తర భారతదేశానికి ప్రధానంగా జమ్మూ కాశ్మీర్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ మరియు రాజస్థాన్ రాష్ట్రాలకు దీనదయాళ్ ఓడరేవు సేవలు అందిస్తోంది, .

సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి - పెద్దపల్లి డీసీపీ రూపేశ్

కరీంనగర్, అక్టోబర్ 13 (నేటినిజం ప్రతినిధి): సైబర్ నేరాల పట్ల విద్యార్థులు తమ తల్లిదండ్రులు, బంధులకు అవగాహన పెంచాలని పెద్దపల్లి డీసీపీ రూపేశ్ పేర్కొన్నారు. గురువారం పెద్దపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ట్రినిటి ఇంటర్మీడియల్ కాలేజీ విద్యార్థులకు సైబర్ క్రైమ్, ట్రాఫిక్ రూల్స్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, షీ టీమ్స్, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు, యువత సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లలో ఇంటర్నెట్ వాడడం ఎక్కువైందని, అపరిమితంగా వాడుతున్న వారే ఎక్కువగా సైబర్ క్రైమ్ బారిన పడుతున్నారన్నారు. ఇలాంటి వారంతా సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మిత్రులకు, కుటుంబ సభ్యులకు, ప్రజలకు సైబర్ క్రైమ్ బారిన పడకుండా అవగాహన కల్పించే బాధ్యతను తీసుకోవాలన్నారు. సైబర్ క్రైమ్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా విద్యార్థినిలు, మహిళలు తమ వివరాలను గోప్యంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

లాటరీ వచ్చిందని, కూపన్స్ వచ్చాయని ఆన్‌లైన్‌లో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతు న్నారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

అనవసర లింకులు షేర్ చేస్తూ, కుటుంబ సభ్యుల ఫోటోలను పెట్టుకొని డబ్బులు అడుగుతూ, ఓఎల్ఎక్స్‌లో వాహనాలు తీసుకుంటామంటూ, కొనుగోలు చేస్తామంటూ పలు రకాలుగా సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోందన్నారు. సైబర్ నేరాలను అదుపు చేయాలంటే పోలీసు ఒకవ్యవస్థతోనే సాధ్యం కాదని, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైన వెంటనే సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కి గాని, సంబంధి వెబ్‌సైట్‌కుకాని సంప్రదిస్తే వెంటనే పోగొట్టు-కున్న డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటు-ందని తెలిపారు. అలాగే రోడ్లు భద్రత నిబంధనలపై కూడా విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి సీఐ ప్రదీప్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్ఐ రాజేష్, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి జడ్పీటీసీ విరాళం

ఖమ్మం, అక్టోబర్ 13 (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని కేశవాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న నందమూరి తారక రామారావు విగ్రహానికి రూ. 50వేల విరాళాన్ని విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు మందపల్లి కోటేశ్వరరావు కి బుధవారం కూసుమంచి జడ్పీటీసీ ఇంటూరి బేబీ శేఖర్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, అందజేశారు.

రైల్వే ఉద్యోగులకు 78 రోజుల వేతనానికి సమానమైన ఉత్పాదకతతో ముడిపెట్టిన బోనస్ చెల్లింపునకు ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబర్ 13: రైల్ వే ఉద్యోగుల కు 2021-22 ఆర్థిక సంవత్సరానికి గాను ఉత్పాదకత తో ముడిపెట్టిన బోనస్ (పిఎల్ బి) చెల్లించడానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న సమావేశమైన కేంద్ర మంత్రిమండలి ఈ రోజు న ఎక్స్-పోస్ట్ ఫ్యాక్టో ఆమోదాన్ని తెలిపింది.

అర్హులైన రైల్వే ఉద్యోగుల కు పిఎల్ బి ని ప్రతి సంవత్సరం దసరా/పూజ సెలవు దినాల కంటే ముందే చెల్లించడం జరుగుతుంటుంది.

ఈ సంవత్సరం కూడా దాదాపు గా 11.27 లక్షల మంది నాన్ గజిటెడ్ రైల్ వే ఉద్యోగుల కు 78 రోజుల వేతనాని కి సమానమైనటువంటి పిఎల్ బి సొమ్ము ను చెల్లించడమైంది. అర్హత కలిగిన ప్రతి ఒక్క రైల్ వే ఉద్యోగి కి 78 రోజుల కు గాను ఇచ్చేటటువంటి అధికతమ సొమ్ము 17, 951 రూపాయలు గా ఉంది.

పైన ప్రస్తావించిన సొమ్ము చెల్లింపు ను వివిధ శ్రేణుల లో చేయడమైంది. అవి ఎటువంటి శ్రేణులు అంటే, వాటి లో ట్రాక్ మేంటెనర్ లు, డ్రైవర్ లు, గార్డు లు, స్టేషన్ మాస్టర్ లు, సూపర్ వైజర్ లు, టెక్నీశియన్, టెక్నీశియన్ హెల్పర్, కంట్రోలర్, పాయింట్స్ మన్ లు, మినిస్టీరియల్ స్టాఫ్ మరియు ఇతర గ్రూప్ 'సి' స్టాఫ్ ఉన్నారు అన్నమాట.

రైల్ వే ఉద్యోగుల కు 78 రోజుల పిఎల్ బి చెల్లింపు తాలూకు విత్తీయ ఖర్చు 1832.09 కోట్ల రూపాయలు గా ఉండవచ్చని అంచనా వేయడఃమైంది.

పీఎల్ బి చెల్లింపు తాలూకు పైన ప్రస్తావించినటువంటి నిర్ణయాన్ని కోవిడ్-19 తరువాతి సవాళ్ళ కారణం గా ఏర్పడ్డ ప్రతికూల విత్తీయ స్థితి లో కూడాను తీసుకోవడం జరిగింది.

చెల్లింపు జరిగినటువంటి పిఎల్ బి దినాల వాస్తవిక సంఖ్య అనేది నిర్ణీత ఫార్ములా ల ఆధారం గా తీసిన రోజు ల కంటే ఎక్కువ గా ఉంది. పిఎల్ బి ని చెల్లించడం అనే ప్రక్రియ రైల్ వే ల ప్రదర్శన ను మెరుగుపరచే దిశ లో పాటుపడేందుకు గాను రైల్ వే ఉద్యోగుల కు ప్రేరణ ను ఇచ్చేటటువంటి ప్రోత్సాహకం రూపం లో పనిచేస్తుంది.

ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన తెరాస నేతలు,కార్యకర్తలు.

సంగారెడ్డి అక్టోబర్ 13(నేటి నిజం ప్రతినిధి)సంగారెడ్డి నియోజకవర్గం , కంది మండలం, బ్యాతోల్ గ్రామనికి చెందిన యాదవ సంఘం టీఆరెస్ నేతలు, కార్యకర్తలు కాంగ్రెస్ లో కి చేరారు.

బుధవారము నాడు టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి కాంగ్రెస్స్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అధ్వర్యంలో మాజీ వర్డ్ మెంబెర్స్ గోపాల్, మల్లేష్, నగేష్, బ్యాతోల్ యాదవ సంఘం అధ్యక్షుడు మల్లేష్, గొల్ల నర్సింహులు ,గొల్ల యాదగిరి, గొల్ల నగేష్,గొల్ల మల్లేష్,గొల్ల శ్రీకాంత్ , గొల్ల నర్సింహులు,గొల్ల రమేష్,గొల్ల కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన వెల్లడించారు .

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్ట్ నాయకులు మాజీ ఎంపీపీ చేర్యాల ఆంజనేయులు ,యూత్ కాంగ్రెస్ నేత శ్రీరామ్ ,బేగంపేట ఉప సర్పంచ్ మహేష్ ,బ్యాతోల్ గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బ్యాతోల్ ఉప సర్పంచ్ అశోక్ గౌడ్, బీ చంద్రయ్య, మాజీ సర్పంచ్ శ్రీశైలం, మాజీ సర్పంచ్ నర్సింహులు , బ్యాతోల్ యూత్ కాంగ్రెస్ మహేష్, బీ యాదగిరి,పీ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్ డివిజనల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో కమ్యూనిటి కాంటాక్ట్ ప్రోగ్రాం..!

సంగారెడ్డి అక్టోబర్ 13(నేటి నిజం ప్రతినిధి) నారాయణఖేడ్ డివిజన్ లోని సిర్గాపూర్ మండలం ఖాజాపూర్ గ్రామంలో సంగారెడ్డి జిల్లా ఎస్పీ రమణ కుమార్ ఆదేశాల మేరకు సిర్గాపూర్ ఖజాపూర్ గ్రామం లో గురువారం తెల్లవారుజామున కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు . సరైన డాక్యుమెంట్స్ లేని 21 ద్వి చక్ర వాహనాలను స్వాధీనం చేసుకోన్నారు సైబర్ క్రైం సాంఘీక దురాచారాలు, వాహన ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. అల్లర్లలో , కొట్లాటల్లో ఎవరు పాల్గొన వద్దని, గంజాయిని సాగు చేసినా కల్గి ఉన్నా నిలువ ఉంచిన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరైనా కొత్త వ్యక్తులు, అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో నారాయణఖేడ్ ఇంచార్జి డిఎస్పీ బాలాజీ, కంగ్టి సిఐ వెంకటేశ్వర్ రావు ఎస్ ఐ నారాయణ డివిజనల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

శిక్షణ పొందిన పోలీస్ సిబ్బందిని అభినందించిన : సిపి

ఖమ్మం, అక్టోబర్ 13 (నేటినిజం ప్రతినిధి): యాక్సిడెంట్ ఫస్ట్ రెస్పాండర్ శిక్షణలో భాగంగా ఇటీవల హైదరాబాదులో జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం పోలీస్ కమిషనరేట్ చెందిన 10 మంది పోలీస్ సిబ్బందికి పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ చేతుల మీదుగా సర్టిఫికేట్లు అందజేశారు.

రోడ్డు ప్రమాదాల సమయాలలో పోలీసులు స్పందించాల్సిన తీరు, తీసుకోవల్సిన చర్యలు, ఫస్ట్ ఎయిడ్ ట్రీట్మెంటు, అంబులెన్స్ వచ్చేవరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదానికి గురైన వారిని దగ్గరలోని హాస్పటల్ కు ఏ విధంగా తరలించాలి. ఎక్కువగా అస్వస్థకు గురైన వారికి నోటిద్వారా శ్వాస ఏ విధంగా అందించాలి అనే అంశాలపై పూర్తి అవగాహన కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ లోని డి.జి.పి కార్యాలయం నందు జీ.వి.కె ఎమర్జెన్సీ మెనేజ్మెంటు మరియు రిసర్చ్ ఇన్సిట్యూట్ వారి సౌజన్యంతో యాక్సిడెంటు ఫస్ట్ రెస్పాండర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణలో పాల్గొని పూర్తి చేసుకున్న ఖమ్మం పోలీస్ కమిషనరేట్ 10 మంది పోలీస్ సిబ్బందికి పోలీస్ కమిషనర్ అభినందించారు.

హిందీభాషపై పెరుగుతోన్న వ్యతిరేకత-ఈ నెల 15న తమిళనాడు అంతటా డీఎంకే నిరసనలు

చెన్నై, అక్టోబర్ 13: హిందీభాష తప్పనిసరి అనడంపై నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. దేశవ్యాప్తంగా కేంద్ర విశ్వవిద్యాలయాలు సహా అన్ని సాంకేతిక, సాంకేతికేతర, వైద్య యూనివర్సిటీల్లో హిందీని బోధనా మాధ్యమంగా చేయాలని పార్లమెంటరీ కమిటీ చేసిన సిఫారసు చేసిన విషయం తెలిసిందే..

ఈ సిఫారసుకు వ్యతిరేకంగా తమిళనాడులో నిరసనలు వెల్లువెత్తున్నాయి. అధికార డీఎంకే యువజన, విద్యార్థి విభాగం రాష్ట్రవ్యాప్త నిరసన ప్రదర్శనలు చేయాలని పిలుపునిచ్చింది. ఈ క్రమంలో ద్రవిడ మున్నేట్ర కజగం (డీఎంకే) యూత్ వింగ్ సెక్రటరీ ఉదయనిధి స్టాలిన్, విద్యార్థి విభాగం కార్యదర్శి సీవీఎంపీ ఎజిలరసన్ సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న హిందీ విధింపు విధానాలకు వ్యతిరేకంగా నిరసనలు చేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 15న తమిళనాడు అంతటా నిరసనలకు డీఎంకే ప్లాన్ చేస్తుంది.పార్లమెంటరీ కమిటీ నివేదికను గతంలో సీఎం ఎంకే స్టాలిన్ ఖండించారు.

పిల్లలతో ఆత్మహత్యకు ప్రయత్నించిన మహిళ.. రక్షించిన పోలీసులు..

కరీంనగర్, అక్టోబర్ 13 : కరీంనగర్ రూరల్ మండలం దుర్షెడ్ గ్రామానికి చెందిన పోరండ్ల రమ భర్త వేధింపులు తాళలేక తన ఇద్దరు పిల్లలతో గురువారం ఆత్మహత్య ప్రయత్నం చేయగా కరీంనగర్ రూరల్ పోలీసులు రక్షించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం

పోరండ్ల రమకి మహేష్ అనే వ్యక్తితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

గత కొన్ని రోజులుగా రమను భర్త వేధిస్తున్నాడు. వేధింపులు తట్టుకోలేక గురువారం ఇరుకుల్ల బ్రిడ్జిపై హత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించడంతో బ్రిడ్జి దగ్గరలో ఉన్న స్థానికులు చూసి దుర్షెడ్ గ్రామ ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు సమాచారం అందజేశారు.

వెంటనే సంపత్ రావు సీఐ విజ్ఞాన్ రావుకి తెలపడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ఆత్మహత్యకు ప్రయత్నించిన మహిళను రక్షించారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు బ్లూ కోర్టు సిబ్బంది శ్రీనివాస్ కానిస్టేబుల్ , హోంగార్డ్ యాదగిరి నాయక్ . సింగిల్ విండో డైరెక్టర్ గాజుల అంజయ్యలను అభినందించారు.

ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే విధంగా ఇంధన భద్రత కల్పించి హరిత పరివర్తనకు అనుగుణంగా భారతదేశ ఇంధన ప్రణాళిక.. శ్రీ హర్దీప్ ఎస్.పూరి

న్యూఢిల్లీ, అక్టోబర్ 13: టెక్సాస్‌లోని హ్యూస్టన్‌లో "భారత్-యుఎస్ వ్యూహాత్మక భాగస్వామ్యంలో అవకాశాలు" అనే అంశంపై జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశానికి కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మరియు గృహ నిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రి శ్రీ హర్దీప్ ఎస్. పూరి హాజరయ్యారు. సమావేశంలో ప్రసంగించిన శ్రీ హర్దీప్ ఎస్. పూరి రానున్న రెండు దశాబ్దాల కాలంలో ప్రపంచ ఇంధన అవసరాలు పెరుగుతాయని అన్నారు. భారతదేశంలో 25% మేరకు పెరిగే అవకాశం ఉందని అన్నారు. ప్రపంచ ఇంధన అవసరాలను దృష్టిలో ఉంచుకుని భారతదేశం తన ఇంధన ప్రణాళికకు రూపకల్పన చేసిందని శ్రీ హర్దీప్ ఎస్.పూరి తెలిపారు. ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే విధంగా ఇంధన భద్రత కల్పించి హరిత పరివర్తనకు అనుగుణంగా భారతదేశ ఇంధన ప్రణాళిక రూపుదిద్దుకుందని పేర్కొన్నారు.

కర్బన ఉద్గారాలు తగ్గించే హైడ్రోజన్ జీవ ఇంధన వనరుల వినియోగానికి భారతదేశం ప్రాధాన్యత ఇస్తున్నదని మంత్రి వివరించారు. ప్రస్తుతం ఇంధన రంగంలో అనేక సవాళ్లు, సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. అయితే, సవాళ్లు, సమస్యలు ఉన్నప్పటికీ ఇంధన పరివర్తన మరియు వాతావరణ పరిరక్షణ కోసం నిర్ణయించుకున్న లక్ష్యాల సాధన పట్ల భారతదేశం రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.నిర్ణయించుకున్న లక్ష్యాలను భారతదేశం చేరుకుంటుందని చెప్పారు.

శ్రీ హర్దీప్ ఎస్. పూరి "భారత్-యుఎస్ వ్యూహాత్మక భాగస్వామ్యంలో అవకాశాలు" అనే అంశంపై యుఎస్ -ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరమ్ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి శ్రీ హర్దీప్ ఎస్.పూరి అధ్యక్షత వహించారు. ఎక్సాన్‌మొబిల్, చెవ్రాన్, చియెనియర్, లాంజాటెక్, హనీవెల్, బేకర్‌హ్యూస్, ఎమర్సన్, టెల్లూరియన్ వంటి 35 ప్రముఖ ఇంధన సంస్థల ప్రతినిధులు, భారతదేశ ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన దాదాపు 60 మంది ప్రతినిధులు రౌండ్‌టేబుల్ సమావేశానికి హాజరయ్యారు.

ఇంధన వనరుల అన్వేషణ, ఉత్పత్తిని ప్రోత్సహించి హేతుబద్ధీకరించడానికి భారతదేశం ప్రధాన సంస్కరణలను అమలు చేస్తున్నదని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి వివరించారు. నిషేధిత ప్రాంతాలను 99% వరకు తగ్గించి, 1 మిలియన్ చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని అందుబాటులోకి తెచ్చామని మంత్రి తెలిపారు. నేషనల్ డిపాజిటరీ రిజిస్ట్రీ మొదలైన వాటి ద్వారా నాణ్యమైన జియోలాజికల్ సమాచారాన్ని అందుబాటులోకి తెచ్చామని అన్నారు.

అన్వేషణ, ఉత్పత్తి రంగానికి ప్రోత్సాహం అందించాలన్న నిర్ణయంలో భాగంగా ప్రపంచ చమురు మరియు గ్యాస్ రాజధాని (హ్యూస్టన్)లో ప్రత్యేక కోల్-బెడ్ మీథేన్ (అఃఓ) రౌండ్, ఆఫ్‌షోర్ వేలం పాటను ప్రారంభించింది. దీనిలో 2.3 చదరపు లక్షల కి.మీ. 1 మిలియన్ చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నో గో ప్రాంతాలను వేలం కోసం ఉంచారు.

జీవ ఇంధనాలు, గ్యాస్ ఆధారిత ఆర్థిక వ్యవస్థ, గ్రీన్ హైడ్రోజన్, పెట్రోకెమికల్స్, అప్‌స్ట్రీమ్ రంగాలలో రెండు దేశాల మధ్య సహకారం మరింత పెరగడానికి అవకాశం ఉందని శ్రీ హర్దీప్ ఎస్.పూరి పేర్కొన్నారు. భారతదేశానికి చెందిన ప్రైవేటు రంగ సంస్థల సహకారంతో రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత పటిష్టం అవుతాయని అన్నారు. ఈ అంశాలను శ్రీ హర్దీప్ పూరి వరుస ట్వీట్‌లలో పేర్కొన్నారు. "మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణ వల్ల భారతదేశంలో చమురు అన్వేషణ, ఉత్పత్తి కార్యక్రమంలో పాల్గొనడానికి ఆసక్తి కనబరుస్తున్నాయి" అని ఆయన అన్నారు.

భారతదేశానికి సాంప్రదాయ ఇంధన వనరులు, నూతన ఇంధన వనరుల రంగంలో భారతదేశానికి అత్యుత్తమ-తరగతి సాంకేతికతలను అందించడానికి , భారతదేశంతో మరిన్ని ఒప్పందాలను కుదుర్చుకోవడానికి సమావేశానికి హాజరైన ప్రతినిధులు అంగీకరించారు.

"ప్రధాన మంత్రి డెవలప్‌మెంట్ ఇన్సియేటివ్ ఫర్ నార్త్ ఈస్ట్ రిజన్" (పిఎం-డిఈవిఐఎన్ఈ) పథకాన్ని ఆమోదించిన మంత్రిమండలి

న్యూఢిల్లీ, అక్టోబర్ 13: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం ఈ రోజు 2022-23 నుండి 2025-26 వరకు 15వ ఆర్థిక సంఘం యొక్క మిగిలిన నాలుగు సంవత్సరాలకు ఈశాన్య ప్రాంతానికి ప్రధాన మంత్రి డెవలప్‌మెంట్ ఇన్సియేటివ్ ఫర్ నార్త్ ఈస్ట్ రిజన్ (పిఎం-డిఈవిఐఎన్ఈ) అనే కొత్త పథకానికి ఆమోదం తెలిపింది. కొత్త పథకమైన పిఎం-డిఈవిఐఎన్ఈ 100% కేంద్ర నిధులతో అమలయ్యే కేంద్ర రంగ పథకం. ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ (డిఓఎన్ఈఆర్) ద్వారా ఈ పథకం అమలు చేయబడుతుంది.

పిఎం-డిఈవిఐఎన్ఈ పథకం 2022-23 నుండి 2025-26 వరకు (15వ ఫైనాన్స్ కమిషన్ వ్యవధిలో మిగిలిన సంవత్సరాలు) నాలుగు సంవత్సరాల కాలంలో రూ. 6,600 కోట్లతో అమలు చేయబడుతుంది.

పి ఎం-డి ఈ వి ఐ ఎన్ ఈ ప్రాజెక్ట్‌లను 2025-26 నాటికి పూర్తి చేయడానికి ప్రయత్నాలు జరుగుతాయి. తద్వారా ఈ సంవత్సరానికి మించి ఎటువంటి కట్టుబడి బాధ్యతలు ఉండవు. ఇది ప్రాథమికంగా 2022-23 మరియు 2023-24లో పథకం కింద ఆంక్షల ముందు లోడింగ్‌ను సూచిస్తుంది. 2024-25 మరియు 2025-26లో ఖర్చులు కొనసాగుతుండగా మంజూరైన పిఎం-డిఈవిఐఎన్ఈ ప్రాజెక్ట్‌లను పూర్తి చేయడంపై దృష్టి కేంద్రీకరించబడుతుంది.

పిఎం-డిఈవిఐఎన్ఈ మౌలిక సదుపాయాల కల్పన, మద్దతు పరిశ్రమలు, సామాజిక అభివృద్ధి ప్రాజెక్టులు మరియు యువత మరియు మహిళలకు జీవనోపాధి కార్యకలాపాలను సృష్టిస్తుంది. తద్వారా అది ఉపాధి కల్పనకు దారి తీస్తుంది.

పిఎం-డిఈవిఐఎన్ఈని నార్త్ ఈస్టర్న్ కౌన్సిల్ లేదా సెంట్రల్ మినిస్ట్రీలు/ఏజెన్సీల ద్వారా డోనర్ మంత్రిత్వ శాఖ అమలు చేస్తుంది. పిఎం-డిఈవిఐఎన్ఈ కింద మంజూరైన ప్రాజెక్ట్‌లు స్థిరంగా ఉండేలా వాటికి తగిన నిర్వహణ ఉండేలా చర్యలు తీసుకోబడతాయి. సమయం మరియు అధిక వ్యయంతో కూడిన నిర్మాణ ప్రమాదాలను పరిమితం చేయడానికి సాధ్యమైనంత వంకరు ఇంజినీరింగ్-ప్రొక్యూర్‌మెంట్-కన్స్ట్రక్షన్ (ఈపీసి) ప్రాతిపదికన అమలు చేయబడుతుంది.

పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో బిల్డ్, ఆపరేట్ మరియు ట్రాన్స్‌ఫర్ విధానంలో కాండ్లా వద్ద గల్ఫ్ ఆఫ్ కచ్ వెంబడి మల్టీపర్పస్ కార్గో (కంటైనర్/లిక్విడ్ కాకుండా) బెర్త్ అభివృద్ధికి కేబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబర్ 13: పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో బిల్డ్, ఆపరేట్ మరియు ట్రాన్స్‌ఫర్ విధానంలో కాండ్లా వద్ద గల్ఫ్ ఆఫ్ కచ్ వెంబడి మల్టీపర్పస్ కార్గో (కంటైనర్/లిక్విడ్ కాకుండా) బెర్త్ అభివృద్ధికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈ రోజు సమావేశం అయిన కేంద్ర మంత్రివర్గ ఆర్థిక వ్యవహారాల కమిటీ ఆమోదం తెలిపింది. ప్రాజెక్టు నిర్మాణానికి 2,250.64 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. మొత్తం ఖర్చులో 1719.22 కోట్ల రూపాయలను మల్టీపర్పస్ కార్గో అభివృద్ధికి ఏర్పాటైన సంస్థ (బెర్తు వెంబడి డ్రెడ్జింగ్ పనులు, టర్నింగ్ సర్కిల్, అప్రోచ్ ఛానల్ పనులు), మిగిలిన 531.42కోట్లరూపాయలను సాధారణ వినియోగదారు యాక్సెస్ ఛానల్ నిర్మాణం, మూలధన డ్రెడ్జింగ్ మరియు సాధారణ వినియోగదారు రహదారి నిర్మాణం కోసం రాయితీ సంస్థ (దీన్ దయాల్ పోర్ట్ అథారిటీ) సమకూరుస్తాయి.

నిర్మాణం పూర్తైన తర్వాత భవిష్యత్ బహుళార్థసాధక కార్గో (కంటైనర్/లిక్విడ్ కాకుండా) అవసరాలను తీర్చడానికి ఈ బెర్తు ఉపయోగపడుతుంది. 2026 నాటికి రవాణా అవసరాలు 2.85 ఎంఎంటీపీఏ వరకు మరియు 2030 నాటికి 27.49 ఎంఎంటీపీఏ వరకు ఉంటాయని అంచనా. కాండ్లా వద్ద గల్ఫ్ ఆఫ్ కచ్ వెంబడి ట్యూన్ టెక్రా వద్ద మల్టీపర్పస్ కార్గో (కంటైనర్/లిక్విడ్ కాకుండా) బెర్తును అభివృద్ధి చేయడం వల్ల ఉత్తర భారతదేశం (జమ్మూ కాశ్మీర్ ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ మరియు రాజస్థాన్ రాష్ట్రాలు)లో ఉన్న విస్తారమైన లోతట్టు ప్రాంతాలకు కంటైనర్ టెర్మినల్ అందుబాటులోకి వస్తుంది. ఈ ప్రాజెక్టు వ్యూహాత్మక ప్రయోజనాలు అందించడంతో పాటు కాండ్లా రేవు సామర్థ్యాన్ని పెంచుతుంది. ప్రాంత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి, నూతన ఉపాధి అవకాశాలు కల్పించడానికి దోహదపడుతుంది.

ఎంపిక చేసిన సంస్థ బీఓటీ పద్ధతిలో ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపడుతుంది. అయితే, దీన్ దయాల్ పోర్ట్ అథారిటీ సాధారణ వినియోగ సౌకర్యాలను అభివృద్ధి చేస్తుంది.

ప్రాజెక్టు వివరాలు:

-అంతర్జాతీయ పోటీ బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా ఎంపిక నిర్మాణ సంస్థను ఎంపిక చేయడం జరుగుతుంది. ప్రైవేట్ డెవలపర్/ బిల్డ్ ఆపరేట్ డ ట్రాన్స్‌ఫర్ (బీఓటీ) ప్రాతిపదికన ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేయాలి. రాయితీ పొందే సంస్థ (ప్రైవేట్ డెవలపర్/ బీఓటీ ఆపరేటర్) ఒప్పందం ప్రకారం ప్రాజెక్ట్ రూపకల్పన, ఇంజనీరింగ్, ఫైనాన్సింగ్, సేకరణ, అమలు, ప్రారంభం, నిర్వహణ బాధ్యతలు నిర్వర్తిస్తుంది. ఈ ఒప్పందాన్ని రాయితీ అధికారం గల సంస్థ (దీనదయాళ్ పోర్ట్) అమలు చేస్తుంది. గుర్తించిన సరుకుల రవాణా, నిర్వహణకు గుత్తేదారు 30 సంవత్సరాల కాలానికి బాధ్యత వహిస్తాడు. . సాధారణ యాక్సెస్ ఛానల్ మరియు సాధారణ వినియోగదారు రహదారి వంటి సాధారణ సహాయక మౌలిక సదుపాయాలకు రాయితీ అథారిటీ (దీనదయాళ్ పోర్ట్) బాధ్యత వహిస్తుంది.

-ఒకేసారి నాలుగు నౌకలను నిర్వహించడానికి ఆఫ్-షోర్ బెర్తు సౌకర్యం, అనుబంధ సౌకర్యాల కల్పన కోసం రూ.1,719.22 కోట్ల వ్యయంతో ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపడతారు. సంవత్సరానికి 18.33 మిలియన్ టన్నుల నిర్వహణ సామర్థ్యాన్ని ప్రాజెక్టు కలిగి ఉంటుంది.

-తొలుత 1,00,000 డెడ్‌వెయిట్ టన్నేజ్ (ఆచి) సామర్థ్యం కలిగే 15 ఏం డ్రాఫ్ట్ నౌకల రవాణా అవసరాలను ప్రాజెక్టు తీరుస్తుంది. దీనికోసం 15 ఎం డ్రాఫ్ట్‌తో రాయితీ అథారిటీ ఛానెల్ నిర్మాణానికి అవసరమైన సౌకర్యాలు కల్పించి నిర్వహిస్తుంది.ఒప్పందం అమలులో ఉండే కాలంలో 18 మీటర్ల డ్రాఫ్ట్ కలిగిన నౌకల రాకపోకల కోసం బెర్తులను లోతు చేయడం, టర్నింగ్ సర్కిల్ వెడల్పు చేయడం లాంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు నిర్మాణ సంస్థ స్వేచ్ఛ కలిగి ఉంటుంది. రెండు సంస్థలు అవగాహనకు వచ్చి వ్యయ భాగస్వామ్యం, ఇతర సంబంధిత అంశాలపై ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత మాత్రమే అభివృద్ధి కార్యక్రమాలు అములు చేయాల్సి ఉంటుంది. అధిక ఆటుపోట్ల సగటు పెరుగుదల ప్రకారం, రాయితీదారుకు అందుబాటులో ఉంచబడే యాక్సెస్ ఛానెల్ డ్రాఫ్ట్ గరిష్ట డ్రాఫ్ట్‌గా పరిగణించబడుతుంది.

-నేపథ్యం

భారతదేశంలో పన్నెండు ప్రధాన ఓడరేవులలో ఒకటిగా దీనదయాళ్ ఓడరేవు ఉంది. గుజరాత్ రాష్ట్రంలోని కచ్ గల్ఫ్‌లో భారతదేశం పశ్చిమ తీరంలో దీనదయాళ్ ఓడరేవు ఉంది. ఉత్తర భారతదేశానికి ప్రధానంగా జమ్మూ కాశ్మీర్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ మరియు రాజస్థాన్ రాష్ట్రాలకు దీనదయాళ్ ఓడరేవు సేవలు అందిస్తోంది, .

జిల్లా పోలీస్ సిబ్బందికి రెన్ కోర్ట్స్, స్వెట్టర్స్ మరియు దోమ తెరల పంపిణి-జిల్లా ఎస్పీ యం రమణ కుమార్

సంగారెడ్డి అక్టోబర్ 13 (నేటి నిజం ప్రతినిధి) సంగారెడ్డి జిల్లా పోలీస్ సిబ్బందికి రెన్ కోర్ట్స్, స్వెట్టర్స్ మరియు దోమ తెరలు పంపిణి చేసిన జిల్లా ఎస్పీ యం రమణ కుమార్ .

డి.జి.పి. మహేందర్ రెడ్డి ఆదేశానుసారం గురువారము నాడు జిల్లా ఎస్పీ రమణ కుమార్ పోలీస్ సిబ్బందికి రెన్ కోర్ట్స్, స్వెట్టర్స్ మరియు దోమ తెరలు పంపిణి చేశారు.

డి.జి.పి. చొరవతో సిబ్బందికి మునుపెన్నడు లేనివిధంగా ఆదునిక రెన్ కోర్ట్స్, స్వెట్టర్స్ అందించడం జరిగిందని అయన అన్నారు. నిరంతరం ఎండనకా, వాననకా రాత్రింబవళ్ళు కష్టపడి పని చేసే సిబ్బందికి ఈ రెన్ కోర్ట్స్, స్వెట్టర్స్ మరియు దోమ తెరలు వారికి అత్యవసర సమయాలలో ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఉష విశ్వనాథ్, సంగారెడ్డి డి.యస్.పి. రవీంద్రా రెడ్డి, పఠాన్ చెరు డి.యస్.పి భీమ్ రెడ్డి, జహీరాబాద్ డి.యస్.పి రఘు, నారాయణఖేడ్ డి.యస్.పి బాలాజీ, ఎ.ఆర్.డి.యస్.పి. జనార్ధన్, ఆర్.ఐ. కృష్ణ మరియు ఆర్.యస్.ఐ. మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ఆర్థికాభివృద్ధి : ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి

తిరుపతి, అక్టోబర్ 12: వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి అన్నారు. గురువారం పదవ డివిజన్ గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి పర్యటించిన కరుణాకర్ రెడ్డి సంక్షేమ పథకాలను గురించి ప్రతి ఇంటిలోనే లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్న తీరును స్వయంగా ఆయన ఆరాధీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. ప్రతి ఇంటిలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న దాదాపు 25 నుంచి 30కు పైగా సంక్షేమ పథకాలలో కనీసం మూడు నుంచి నాలుగు పథకాల వరకు అందుతున్నాయి అన్నారు. ప్రతి పేదవాడిని లక్షాధికారిని చేయాలన్నదే సీఎం జగన్మోహన్ రెడ్డి ఆకాంక్ష అని చెప్పారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 98 శాతం అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ మేయర్ డాక్టర్ శిరీష. కార్పొరేటర్లు దొడ్డారెడ్డి ప్రతాప్ రెడ్డి. రామస్వామి వెంకటేశ్వర్లు. వైఎస్ఆర్సిపి నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి. దొడ్డారెడ్డి మునిశేఖర్ రెడ్డి. దొడ్డ రెడ్డి శ్రీనివాసరెడ్డి. సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారికి రూ.30లక్షల విలువైన చెవి దిద్దులు-కానుక ఇచ్చిన బెంగుళూరు భక్తులు

తిరుపతి, అక్టోబర్ 12:ఆరు వందల గ్రాముల బంగారంతో ప్రత్యేకంగా చెవిదిద్దులు తయారు చేయించి ..తిరుమల శ్రీవారికి కానుక ఇచ్చారు బెంగుళూరు కే.ఆర్ పురంకు చెందిన మునిరాజ కుటుంబ సభ్యులు ఈ చెవి దిద్దుల విలువ రూ. 30లక్షలు కాగా.. స్వామివారిని వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో దర్శించుకుని.. ఈ కానుకను టీటీడీ ఈవో ధర్మారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. మరోవైపు తిరుమల శ్రీవారికి నెల్లూరుకు చెందిన హర్ష టయోటా ఎండి హర్షవర్ధన్ దాదాపు రూ.19 లక్షల విలువైన కారును అందజేశారు. టయోటా రైడర్ హైబ్రీడ్ పెట్రోల్ మరియు బ్యాటరీతో నడిచే కారు విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి తాళాలను టీటీడీ ఈవో ధర్మారెడ్డికి అందజేశారు. భక్తులు తిరుమల శ్రీవారికి కానుకలు చెల్లించి మొక్కులు చెల్లించుకుంటారు.. బంగారంతో పాటూ వాహనాలను కూడా విరాళంగా అందజేస్తుంటారు.

ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్ పోటీలకు ఆహ్వానం! -జిల్లా ఎస్పీ శ్రీ యం రమణ కుమార్.

సంగారెడ్డి అక్టోబర్ 13(నేటి నిజం ప్రతినిధి) పోలీస్ అమరవీరుల సంస్మరణదినోత్సవం 21-అక్టోబర్-2022 (పోలీస్ ఫ్లాగ్-డే)ను పురస్కరించుకోని సంగారెడ్డి జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులకు, యువతకు మరియు ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్ కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ అధ్వర్యంలో జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఈ పోటీలకు విద్యార్థిని, విద్యార్థులతో పాటు, యువత ఫోటోగ్రాఫర్లు ఉత్సహంగ పాల్గొనాలని జిల్లా ఎస్పీ గారు పిలుపునిచ్చారు. ఈ పోటీలకు చివర తేది ఈ నెల 18 వ నిర్ణయించడం జరిగింది. షార్ట్ ఫిలిమ్ 3 నిమిషాల నిడివి కలిగి వుండాలి.

ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్ పోటీలకు సంబంధించి రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు ,ఈవ్టీజింగ్, ర్యాగింగ్ , కమ్యూనిటీ పోలీసింగ్ , మూడనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు , ఆత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన , ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ, ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం అనగా 2021 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు తీసిన నాలుగు ఫోటోలను, షార్ట్ ఫిలిమ్ 3 నిమిషాల నిడివి గల తమ పూర్తి వివరాలతో పెన్ డ్రైవ్ లో కానీ సి డి లో కానీ ఈ నెల 18 వ తేది లోపు సంగారెడ్డి జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయంలోని పి ఆర్ ఓ సెక్షన్ నందు ఇవ్వాలని అయన కోరారు.

సమాజంలో శాంతి భద్రత పరిరక్షణ కోసం శ్రమించి తమ అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న ఈ పోటీలకు విధ్యార్థులతో పాటు, ఔత్సాహికులు పెద్ద సంఖ్య పాల్గొన్ని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

ముంబై ఎయిర్‌పోర్ట్‌లో 15 కిలోల బంగారం పట్టివేత

ముంబై, అక్టోబర్ 13: మహారాష్ట్రలోని ముంబై ఎయిర్‌పోర్ట్‌లో కస్టమ్స్ అధికారులు 24 గంటల్లో వేర్వేరు కేసుల్లో రూ.7.87కోట్ల విలువైన 15 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. అలాగే రూ.22లక్షల విలువైన విదేశీ కరెన్సీని పట్టుకున్నారు. ఈ నెల 11-12 మధ్య ఆయా కేసుల్లో ప్రమేయం ఉన్న ఏడుగురు ప్రయాణికులను అరెస్టు చేశారు. పక్కా సమాచారం మేరకు.. దుబాయి నుంచి వచ్చిన

కూసుకుంట్లను గెలిపిస్తే మునుగోడు మరింత అభివృద్ధి

చౌటుప్పల్, అక్టోబర్ 13: మునుగోడు ఉప ఎన్నికలలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తొమ్మిది, పది వార్డులకు చెందిన టీఆర్ఎస్ శ్రేణులు ఇవాళ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. బీ(టీ)ఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నామినేషన్ సందర్భంగా నిర్వహించిన బైక్ ర్యాలీని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం వార్డుల్లో ప్రచారం నిర్వహించారు.

అధికార పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గం మరింత త్వరగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అభ్యర్థి నామినేషన్ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్ రమణ, నాయకులు చండూర్ పట్టణంలో ర్యాలీ, ప్రచారాన్ని నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పేదలకు అండగా నిలుస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, అభ్యర్థి ప్రభాకర్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు.

మునుగోడులో కాంగ్రెస్ అభ్యర్థి గెలిపించండి..

-టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే జగ్గారెడ్డి

సంగారెడ్డి అక్టోబర్ 13 (నేటి నిజం ప్రతినిధి)టిఆర్ఎస్, బీజేపీ మునుగోడు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ని గెలవకుండా ఆ రెండు పార్టీల మధ్య చర్చ ఉండేలా ప్రజలను రెచ్చగొడుతున్నాయని గురువారము మీడియా తో మాట్లాడుతూ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్రవంతి గెలవకుండా మునుగోడు లో రాజకీయ కుట్ర జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం ఈ రాష్ట్రంలో మునుగోడు తో పాటు నల్గొండ ప్రజలకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన చరిత్ర కాంగ్రెస్ కు మాత్రమే ఉందని అదికూడా పాల్వాయి గోవర్ధన్ రెడ్డి నాయకత్వం లోనే జరిగిందని అయన వెల్లడించారు.

టిఆర్ఎస్ ,బీజేపీ వ్యూహాత్మక రాజకీయ కలయికతో కాంగ్రెస్ మొదటి స్థానంలో గెలువద్దని ,రెండో స్థానం కూడా రావొద్దని టిఆర్ఎస్ ,బీజేపీ ఓకరి పై ఓకరు దూషనలు చేసుకుంటున్నాది మునుగోడు ఓటర్లు గమనించాలని అయన కోరారు. ఓక సమస్య పరిష్కారం విషయం లో కాంగ్రెస్ కు ఉన్న కమిట్మెంట్ టిఆర్ఎస్, బీజేపీ లకు లేదని అన్నారు. మునుగోడు లో కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపిస్తే రానున్న కాలంలో రాష్ట్ర ప్రజలకు మేలు చేకూరుతుందని అయన తెలిపారు.

ఒక రైతు కి సంవంత్సరానికి ఒక ఎకరం పై ఇచ్చే 10 వేల రైతు బందు తో ఆ కుటుంబం బతుకదని , రైతు లకు గిట్టుబాటు ధర, పంట నష్ట పరిహారం ,ఆర్థిక సహాకారం అందిస్తేనే రైతు కుటుంబం సంతోషంగా ఉంటారని, ఇలాంటి పని కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని అయన అన్నారు. సోనియా, రాహుల్ గాంధీ నాయకత్వం లో ఒక మాట ఇస్తే నిలబెట్టుకునే కుటుంబం కాంగ్రెస్ మాత్రమేనని ఇది ప్రజలు గమనించాలని కోరారు.పది రోజుల సంతోషం తో సంతృప్తి పడతారో భవిష్యత్ అభివృద్ధి కి దోహద పడుతారో మునుగోడు ప్రజలు ఆలోచించాలని అయన తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే నిరంతరం సంతోషం వచ్చే పరిస్థితులు వస్తాయిని ధీమా వ్యక్తంచేశారు.డబ్బులు ఎవరు ఇచ్చినా మీ డబ్బే కాబట్టి తీసుకోండి ,కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపించండని అయన

కన్నుల పండువగా శ్రీవారి నేత్ర దర్శనం, తిరుప్పావడ సేవ

హైదరాబాద్, అక్టోబర్ 13: టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వర వైభవోత్సవాలు ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా జరుగుతున్నాయి. మూడో రోజైన గురువారం తిరుప్పావడసేవ, స్వామివారి నేత్రదర్శనంతో భక్తులు తన్మయంతో పరవశించిపోయారు. అనంతరం ప్రత్యేక సేవగా తిరుప్పావడ సేవను శాస్త్రోక్తంగా చేపట్టారు.ప్రతి గురువారం ఉదయం సుప్రభాతం, తోమాలసేవ, కొలువు, మొదటి సహస్రనామార్చన, నైవేద్యం తరువాత మూలమూర్తికి అలంకరించిన ఆభరణాలు, నగలను అర్చకులు తొలగిస్తారని వేదపండితులు తెలిపారు. స్వామివారి నొసటిపై పెద్దగా ఉన్న పచ్చ కర్పూరపు నామాన్ని బాగా తగ్గించడంతో శ్రీవారి నేత్రాలు స్పష్టంగా భక్తులకు దర్శనమవుతాయని అందువల్లే దీనిని నేత్ర దర్శనం అంటారని వెల్లడించారు.ఈ సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు సరస్వతి ప్రసాద్ ఆలపించిన అన్నమయ్య సంకీర్తనలు భక్తిభావాన్ని పెంచాయి. గోవా గవర్నర్ పిఎస్.శ్రీధరన్ పిళ్లై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానార్చకుల్లో ఒకరైన వేణుగోపాల దీక్షితులు, ఆగమ సలహాదారు మోహనరంగాచార్యులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



'పోషణ్ మాహ్'లో దేశవ్యాప్తంగా 15కోట్లకు పైగా కార్యక్రమాలు!

న్యూఢిల్లీ, అక్టోబర్ 13: సుపోషిత భారత్ కోసం ప్రధానమంత్రి కన్న కలలను సాకారంచేసే కార్యక్రమంలో భాగంగా 5వ రాష్ట్రీయ పోషణ మాసం (పోషణ్ మాహ్)-2022 కార్యక్రమాన్ని సెప్టెంబర్ 1 నుంచి, 30 తేదీ వరకూ నిర్వహించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా వివిధ ఇతివృత్తాల క్రింద 15 కోట్లకు పైగా కార్యకలాపాలను చేపట్టారు. ఐదవ పోషణ్ మాహ్‌కు ముందుగా, అంటే.. ఈ పథకం మొదలైనప్పటినుంచి, నాలుగు పోషణ్ మాహ్‌లను, 4 పోషణ్ పఖ్వాడాలను 40 కోట్ల కంటే ఎక్కువమంది సామూహిక కార్యాచరణతో నిర్వహించారు.

ఈ సంవత్సరం, పోషణ మాహ్ నిర్వహణ సందర్భంగా గ్రామ పంచాయతీలు కేంద్ర బిందువులుగా అన్ని కార్యక్రమాలకు తగిన ప్రోత్సాహం ఇచ్చారు. ఇది అట్టడుగు క్షేత్రస్థాయిలో వివిధ కమిటీలను సమీకరించటానికి ఇది దోహదపడింది. క్షేత్రస్థాయిలో అంటే గ్రామ ఆరోగ్య, పారిశుద్ధ్య, పోషకాహార కమిటీ (వి.హెచ్.ఎన్.ఎన్.సి.), పాఠశాల యాజమాన్య కమిటీ(ఎస్.ఎం.సి.)/ విద్యా కమిటీలను సమీకరించేందుకు ఇది దోహదపడింది. నీరు-పర్యావరణ పరిరక్షణా కమిటీ, ప్రణాళిక-అభివృద్ధి కమిటీ, సామాజిక న్యాయ స్థాయీ సంఘం వంటి వాటిని సమీకరించేందుకు కూడా ఇది ఉపయోగపడింది. అన్ని కార్యకలాపాలకు పోషణ పంచాయితీలను కేంద్రాలుగా పరిగణిస్తూ, 2022వ సంవత్సరపు పోషణ్ మాహ్ కోసం ఈ కింది అంశాలను ఇతివృత్తాలుగా చేపట్టారు. మహిళా- ఆరోగ్యం, పిల్లలు-విద్య, లింగ ప్రాతిపదికన నీటి వినియోగ నిర్వహణ, మహిళలు-పిల్లలకు సాంప్రదాయ ఆహారం వంటి ఇతివృత్తాలను చేపట్టారు.

'మహిళ-ఆరోగ్యం' పేరుతో దేశవ్యాప్తంగా పలు రకాల కార్యకలాపాలను ప్రముఖంగా నిర్వహించారు. రక్తహీనత నిర్ధారణ పరీక్ష- అవగాహన ప్రచార కార్యక్రమాలు (సుమారు 32 లక్షల కార్యకలాపాలు), ప్రసవానికి ముందస్తు పరీక్షా శిబిరాలు (సుమారు 11 లక్షలు), బహిష్టు పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు (సుమారు 7లక్షలు), చేతుల పరిశుభ్రత-పారిశుద్ధ్య కార్యక్రమాలు (సుమారు 41 లక్షలు) ఈ సందర్భంగా నిర్వహించారు.

ఆరేళ్ల కంటే తక్కువ వయస్సుగల బాలలకు నాణ్యమైన ప్రీ-స్కూల్ విద్యను అందించడంపై దృష్టిని కేంద్రీకరిస్తూ -బచ్చా ఔర్ శిక్షా-పోషణ్ భీ, పఢాయ్ భీ- పథకం కింద చేపట్టిన కార్యకలాపాలు కూడా పోషణ్ మాహ్-2022లో ఊపందుకున్నాయి. ఈ ఇతివృత్తం కింద దాదాపు 81 లక్షల వరకూ కార్యకలాపాలను చేపట్టారు. ఈ కార్యకలాపాల్లో మందస్తు బాల్యదశలో సంరక్షణ, విద్య వంటి అంశాలపై ఎక్కువగా దృష్టిని కేంద్రీకరించారు. దీనికి తోడుగా, ప్రారంభ దశలో అభ్యాసం, అధ్యయనానికి, స్వదేశీ, స్థానిక ఆటబొమ్మల అభివృద్ధి, వాటి సహాయంతో బాలలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో చదవు నేర్పడం వంటి కార్యకలాపాలను దేశవ్యాప్తంగా ప్రోత్సహించారు. ముందస్తు బాల్యదశలో స్వదేశీ ఆటబొమ్మల సహాయంతో అభ్యున్నతి కార్యకలాపాలకు ప్రోత్సాహం అన్న అంశంపై కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రి అధ్యక్షతన ఢిల్లీలో జాతీయ స్థాయి సదస్సును నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలనుంచి సహాయకుల వరకు సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకం (ఐ.సి.డి.ఎస్.) కార్యనిర్వాహకులందరి ప్రయోజనం కోసం సదస్సును యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేశారు. వయస్సుకు అనుగుణమైన రీతిలో బొమ్మలు, బొమ్మలద్వారా అధ్యయాన్ని అందరికీ వర్తింపజేయడం తదితర అంశాలపై ఈ సదస్సులో నిపుణులచేత ప్యానెల్ చర్చలను నిర్వహించారు. స్వదేశీ తయారీ బొమ్మల సృష్టిపై మాస్టర్ క్రాఫ్ట్ నిపుణులతో ప్రత్యక్ష ప్రదర్శన, స్థానిక ఆటబొమ్మల సృష్టిపై దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అంగన్‌వాడీ కార్యకర్తలతో కార్యక్రమాలను ఈ సదస్సులో భాగంగా నిర్వహించారు.

ఇంకా, పలు ఇతివృత్తాలకు అనుగుణంగా అనేక రాష్ట్రాలు ఎన్నో కార్యకలాపాలను నిర్వహించాయి. ఆటబొమ్మలపై మణిపూర్‌లో స్టేట్ టోయాథాన్/టాయ్ ఫెయిర్, గుజరాత్‌లోని అంగన్ వాడీ కేంద్రాల్లో బాలల బొమ్మలు/ ప్లే-అధ్యయన ప్రదర్శన, జార్ఖండ్‌లోని అంగన్ వాడీ కేంద్రాల్లో స్థానిక బొమ్మల తయారీపై చర్చాగోష్ఠులు, బొమ్మల తయారీ, ఒడిశాలోని అంగన్ వాడీ కేంద్రాల్లో పిల్లలు-తల్లులతో బొమ్మల తయారీ తదితర కార్యకలాపాలను చేపట్టారు.

ఇంకా, నీటి సంరక్షణ, నీటి వినియోగ నిర్వహణపై లింగ ప్రాతిపదికన అవగాహన కార్యక్రమాలను, గిరిజన ప్రాంతాలలో సాంప్రదాయ ఆహారాలపై దృష్టి కేంద్రీకరణ అనే ఇతివృత్తాలతో పోషణ్ పఖ్వాడా-2022కింద చేపట్టిన కార్యకలాపాలు జయప్రదం కావడంతో కీలకమైన ఇవే ఇతివృత్తాలతో పోషణ్ మాహ్ 2022లో కార్యకలాపాలను కొనసాగించారు. లింగ ప్రాతిపదికన వర్షపునీటి సంరక్షణా నిర్మాణాలను ఏర్పాటు చేయడానికి చర్చాగోష్ఠులు, సదస్సులు, వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలను చేపట్టేందుకు తగిన అంగన్ వాడీ కేంద్రాలను గుర్తించేందుకు చర్చాగోష్ఠులు, సదస్సులు నిర్వహణకోసం దాదాపు 43 లక్షల కార్యకలాపాలను నిర్వహించారు.

స్వస్థ బాలక్ స్పర్ధ పేరిట ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, అస్సాం వంటి నాలుగు రాష్ట్రాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలు ఎంతో విజయవంతమయ్యాయి. సరైన ఆరోగ్య, పోషకాహార స్థితి కోసం పిల్లలు, కుటుంబాల మధ్య పోటీతత్వాన్ని పెంపొందించడం ద్వారా 'ఆరోగ్యకరమైన బిడ్డ'ను గుర్తించడమ స్వస్థ బాలక్ స్పర్ధ కార్యక్రమ ప్రధాన లక్ష్యం. ఐదు సంవత్సరాలలోపు పిల్లల ఎదుగుదలపై మధింపునకు సంబంధించి ఈ ఉధృతస్థాయిలో కార్యకలాపాలు నిర్వహించారు. విజేతలను సత్కరించేందుకు, ధ్రువీకరణ పత్రాలు అందించడం ద్వారా విజేతలైన పిల్లలను, తల్లిదండ్రులను గుర్తించేందుకు ఈ కార్యకలాపాలు నిర్వహించారు. వారికి పోషకాహార కిట్/పారిశుద్ధ్య కిట్, స్థానికంగా లభించే స్వదేశీ బొమ్మలు, వాటర్ బాటిల్ మొదలైన వాటిని బహుమతులుగా ప్రదానం చేశారు. మొత్తం 4 రాష్ట్రాల్లో బహుమతుల పంపిణీ జరిగింది.

ఐదవ రాష్ట్రీయ పోషణ్ మాహ్ ముగింపును పురస్కరించుకుని, 2022 సెప్టెంబర్ 30వ తేదీనుంచి అక్టోబర్ 2వరకూ న్యూ ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో పోషణ్ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. సరైన పోషకాహారానికి ఉన్న ప్రాముఖ్యతపై ప్రజలకు, ప్రత్యేకించి చిన్న పిల్లలకు కీలకమైన సందేశాలను అందించేందుకు ఈ పోషణ్ ఉత్సవ్ కార్యక్రమం ఒక చక్కని వేదికగా ఉపయోగపడింది. దేశంలో పోషకాహార లోపంతో తలెత్తే సవాళ్లను పరిష్కరించడానికి వీలుగా వయస్సుకు తగిన ఆరోగ్య పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ఇది దోహదపడింది.

పోషణ లేదా పౌష్టికాహారం అనే ఇతివృత్తం మీద కేంద్రీకృతమైన పోషణ పరేడ్‌లు, ఆరోగ్యకరమైన-ఆహార ప్రదర్శన శాలలు, ఆరోగ్య పరీక్షల కేంద్రాలు మొదలైన వాటిపై సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పౌష్టికాహారం అనే అంశంపై పిల్లలను, దేశ ప్రజలను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు జరిగాయి. పోషణ్ ఉత్సవ్‌లో భాగంగా, కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ పలు ప్రదర్శన శాలలను నిర్వహించింది. ఆయుష్ పోషకాహార పద్ధతులు, ఆయుర్వేద ఉత్పత్తులపై/వివిధ ఔషధాలపై పుస్తక ప్రదర్శన శాలలను, విక్రయకేంద్రాలను ఆ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. ఉచిత ఆరోగ్య పరీక్షల కోసం ప్రత్యేక కేంద్రాలను కూడా పోషణ్ ఉత్సవ్‌లో అందుబాటులో ఉంచారు. అతిథుల శారీరక ద్రవ్య పరిమాణ సూచిక (బి.ఎం.ఐ.)ను సరిచూసే యంత్రాలను కూడా ఇందులో ప్రదర్శించారు. . అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లల ప్రారంభ అభ్యాసం, అభివృద్ధికి దేశీయ బొమ్మలు ప్రధాన సాధనాలు కాబట్టి, దేశంలోని వివిధ ప్రాంతాల నుండి దాదాపు 9 స్థానిక సాంప్రదాయ బొమ్మల సమూహాలకు చెందిన దేశీయ బొమ్మలతో పలు ప్రదర్శన శాలలను ఏర్పాటు చేశారు, ఏటికొప్పాక (ఆంధ్రప్రదేశ్), కొండపల్లి (ఆంధ్రప్రదేశ్), చిత్రకూట్ (ఉత్తరప్రదేశ్), వారణాసి (ఉత్తరప్రదేశ్), కత్పుట్లి హస్తకళలు (రాజస్థాన్), మైసూర్ (కర్ణాటక), మంగళూరు (కర్ణాటక), చన్నపట్టణ (కర్ణాటక), ఇండోర్ (మధ్యప్రదేశ్) బొమ్మలను ఈ స్టాళ్లలో ప్రదర్శించారు.

ప్రజలను, పిల్లలను పెద్ద ఎత్తున ఆకర్షించడానికి, ప్రధానమంత్రి చిత్రంతో ఫోటో తీసుకోవడానికి వీలుగా ఎ.ఆర్. ఫోటో-బూత్‌ను ఈ ఉత్సవ్‌లో ఏర్పాటు చేశారు. సందర్శకులను ఇది విశేషంగా ఆకట్టుకుంది. పోషణ్ ఉత్సవ్ జరిగిన 3 రోజుల్లో దాదాపు లక్షా 50వేలమంది నుంచి 2 లక్షల మంది వరకూ సందర్శకులు పాల్గొన్నారని అంచనా.

ప్రజల్లో అవగాహన లక్ష్యంగా కొన్ని సంవత్సరాల తరబడి నిర్వహించిన జనోద్యమ కార్యక్రమాలు,, ఆరోగ్యం-పోషణపై స్త్రీలు, పిల్లలు, యుక్తవయస్కులు దృష్టి సారించేందుకు దోహదపడ్డాయి. ఆరోగ్యం, పోషకాహారంపై ప్రజల ఆలోచనా విధానలలో ముఖ్యమైన మార్పును తీసుకురావడంలో పోషణ్ మాహ్ ప్రభావవంతంగా పనిచేసింది. పురుషులు, మహిళలు (బాలురు మరియు బాలికలు) సమాన భాగస్వామ్యంతో ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

పౌష్టికాహార ప్రాధాన్యంపై అవగాహన కల్పించే లక్ష్యంతో 2018వ సంవత్సరం మార్చి 8న గౌరవనీయ ప్రధానమంత్రి ఈ పోషణ్ అభియాన్ పథకానికి శ్రీకారం చుట్టారు. పిల్లలు, కౌమారదశలో ఉన్న బాలికలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు భారత ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించింది.

జనోద్యమాలు, అవగాహనా కార్యక్రమాల ద్వారా, జనంలో పోషకాహార ఆధారిత మార్పులను తీసుకురావాలన్న లక్ష్యాన్నిఈ కార్యక్రమం నిర్దేశించుకుంది. గౌరవనీయులైన ప్రధాన మంత్రి కలలు గన్న సుపోషిత్ భారత్ అనే దార్శనికతను సాకారం చేసేందుకు ఇది దోహదం చేస్తుంది.

15వ ఆర్థిక సంఘం కాలానికి, పోషణ్ అభియాన్ పథకంతో పాటు అంగన్‌వాడీ సేవల పథకం (ఎ.డబ్ల్యు.ఎస్.), కౌమార బాలికల పథకం (ఎస్.ఎ.జి.) వంటి కార్యక్రమాలను సమీకృత పోషకాహార సహాయ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్నారు. సక్షం అంగన్‌వాడీ, పోషణ్ 2.0 పేరిట వీటిని నిర్వహిస్తున్నారు.

పోషణ్ అభియాన్ పథకం కింద, పోషణ్ మాహ్, పోషణ్ పఖ్వాడా రూపంలో సంవత్సరానికి రెండుసార్లు పౌష్టికాహార-కేంద్రీకృత కార్యకలాపాలను నిర్వహిస్తూ వస్తున్నారు. పౌష్టికాహార ప్రాధాన్యంపై ఆశించిన పరివర్తనను ప్రజల్లో తీసుకురావడంలో ఇవి కీలకపాత్ర పోషిస్తాయని భావిస్తున్నారు.

రైతుబంధు అమలు చేయండి.. ఒడిశాలో 10 వేల మంది రైతుల పాదయాత్ర

భువనేశ్వర్, అక్టోబర్ 12: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను ఒడిశాలో కూడా అమలు చేయాలని నవ నిర్మాణ్ కిసాన్ డిమాండ్ చేసింది. నవ నిర్మాణ్ కిసాన్ సభ అధ్యక్షుడు అక్షయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆ రాష్ట్ర రాజధాని భువనేశ్వర్ వరకు 10 వేల మంది రైతులతో 7 రోజుల పాటు పాదయాత్రకు శ్రీకారం చుట్టారు.

ఒడిశా రైతులకు సౌత్ ఇండియా ఫార్మర్ అసోసియేషన్ చైర్మన్ కోటపాటి నరసింహ నాయుడు,వెంకటేశ్వర్లు మద్దతు ప్రకటించారు. అయితే ఒడిశా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్‌కు పాదయాత్రగా బయల్దేరిన రైతులను జాన్సూర్ జిల్లా ధన్‌మండల్ పట్టణంలో పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు అడ్డుకున్నప్పటికీ, తమ పాదయాత్రను కొనసాగించి భువనేశ్వర్‌కు చేరుకుంటామని రైతులు స్పష్టం చేశారు.

రేపు మరో 5 వేల మంది రైతులు పాదయాత్రలో పాల్గొంటారని రైతు ఉద్యమ నాయకులు ఒడిశా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పాదయాత్రను అడ్డుకోవడంతో ధన్మండల్ రైల్వే స్టేషన్‌కు పెద్ద సంఖ్యలో రైతులు చేరుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న రైతు బంధు, రైతు భీమా, ఉచిత విద్యుత్ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. కేంద్ర ప్రభుత్వం, ఆ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

అక్షయ్ కుమార్ అనే రైతు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న రైతు సంక్షేమ కార్యక్రమాలపై ఇప్పటికే అధ్యయనం చేశారు. తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న పథకాలతోనే అక్కడి రాష్ట్ర ప్రజలు సంపన్నులు అవుతున్నారని పేర్కొన్నారు.

పూణేలోని మిలిటరీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (MILIT) నుండి ఇండియన్ ఆర్మీ అధికారులు హైదరాబాద్‌లోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా శిక్షణాసంస్థ సందర్శన

హైదరాబాద్, అక్టోబర్ 13: శ్రీ సి.హెచ్. వెంకటేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మరియు హెడ్ మిషన్-ఎ, మార్గదర్శకత్వంలో 13 అక్టోబర్, 2022న 106 మంది ఇండియన్ ఆర్మీ ఆఫీసర్లకు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా శిక్షణా సంస్థ లో లెక్చర్ /ఇంటరాక్టివ్ సెషన్‌లను నిర్వహించారు. పూణేలోని మిలిటరీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి డిఫెన్స్ సర్వీసెస్ టెక్నికల్ స్టాఫ్ కోర్స్ (ఆఖూఅ - ఆర్మీ) కింద వారి ఇండస్ట్రియల్ అండ్ డెమాన్‌స్ట్రేషన్ టూర్ లో భాగంగా ఈ బృందం శిక్షణా సంస్థ ని సందర్శించింది. జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ యొక్క ప్రత్యేక సూచనలతో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా యొక్క సామర్థ్య నిర్మాణ కార్యకలాపాలపై ఆర్మీ అధికారులకు అంతర్దృష్టిని అందించడానికి ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

శ్రీ సి.హెచ్. వెంకటేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆర్మీ అధికారులు మరియు ఫ్యాకల్టీ లెఫ్టినెంట్ కల్నల్ ఒ.ూ.సోధి, లెఫ్టినెంట్ కల్నల్. సంజయ్ సలుఖే, లెఫ్టినెంట్ కల్నల్ అనన్య మొహిలే కి స్వాగతం పలకడంతో కార్యక్రమం ప్రారంభమైంది. తర్వాత శ్రీ వెంకటేశ్వరరావు శిక్షణా సంస్థ కార్యకలాపాలపై క్లుప్తంగా వివరించారు వివరించారు. శ్రీ అమృత్ చంద్ర పాత్ర మరియు శ్రీమతి. అన్నీ డాలియా (CGMT డివిజన్ సీనియర్ జియాలజిస్ట్). జియో-సైన్సెస్‌లో జిఐఎస్ మరియు రిమోట్ సెన్సింగ్ రక్షణ ప్రయోజనం కోసం దానివిస్తృత ప్రయోజనం పై వివరించారు.ఆర్మీ అధికారులు శిక్షణా సంస్థ యొక్క మ్యూజియం మరియు రాక్ గార్డెన్‌లను కూడా సందర్శించారు. శిక్షణా సంస్థయొక్క అధికారులు ఆర్మీబృందంతో సంభాషించారు మరియు జియో-సైన్సెస్ రంగంలో చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమాన్ని శ్రీ. ూ.ఖ. భూటియా, డైరెక్టర్ (TC) సమన్వయం చేశారు.

చేప పిల్లలను విడుదల చేసిన రాములు నాయక్

ఖమ్మం, అక్టోబర్ 13 (నేటినిజం ప్రతినిధి): వైరా రిజర్వాయర్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా ఇస్తున్నటువంటి ఉచిత చేప పిల్లలను వైరా చేపల సొసైటీ అధ్యక్షులు ఎస్కే రహీం చేపల సొసైటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్ ప్రజా ప్రతినిధులతో కలిసి రిజర్వాయర్ నందు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో దినదినాభివృద్ధి సాగుతుందని రాబోయే రోజులలో అన్ని కులవృత్తులు గాని చేతివృత్తులు గాని, అందరికీ కూడా అన్ని ఫలాలు అందుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మార్కెట్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా నియోజకవర్గ స్థాయి ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, మునిసిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, మార్కెట్ చైర్మన్ బీడీకే రత్నం, వైరా పట్టణ అధ్యక్షులు దార్న రాజశేఖర్, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, ఎంపీపీ వేల్పుల పావని, జడ్పిటిసి సంబూరి కనకదుర్గ, జడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్ మొహమ్మద్, మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ మిట్టపల్లి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు గుమ్మా రోశయ్య, మచ్చా బుజ్జి, రాయల పుల్లయ్య, మత్స్యశాఖ అధికారులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో యువకుడి దారుణ హత్య..

సంగారెడ్డి, అక్టోబర్ 13 (నేటినిజం ప్రతినిధి):సంగారెడ్డి జిల్లా బొల్లారం ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో గురువారం తెల్లవారు జామున యువకుడి హత్య పారిశ్రామిక వాడ ప్రజలు ఉలిక్కిపడ్డారు. ఓ యువకుడిని కాళ్లు చేతులు కట్టేసి అతి కిరాతకంగా దుండగులు హత్య చేసి సర్వీస్ రోడ్డుపై బాడీని వదిలివేసి వెళ్లిపోయారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు వేగవంతం చేశారు. జిల్లా కేంద్రం నుంచి డాగ్ స్క్వాడ్స్, క్లూస్ టీమ్ ను రప్పించి విచారణ చేపట్టారు. ప్రేమ వ్యవహారమా, మరింకేమైనా కారణాలు ఉన్నాయా అనే కోణంలో యువకుడి హత్యకు గల కారణాలను అతి త్వరలో ఛేదించి హంతకులను అరెస్టు చేస్తామని సీఐ సురేందర్ రెడ్డి తెలిపారు. ఈ హత్య ఉదాంతంతో పారిశ్రామిక వాడకు చెందిన ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.

ఏసీబీ అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకు బైక్‌పై అధికారి పరార్

ముంబై, అక్టోబర్ 13: ఒక పని కోసం లంచం తీసుకున్న రెవెన్యూ అధికారి ఏసీబీ అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకు బైక్‌పై

జాతీయ క్రీడలు 2022లో వరుసగా నాల్గవ సారి భారత సాయుధ దళాలు అత్యధిక పతకాలు సాధించాయి

న్యూఢిల్లీ, అక్టోబర్ 13: భారత సాయుధ దళాల జట్టు 61 బంగారు, 35 రజత మరియు 32 కాంస్య పతకాలను సాధించడం ద్వారా గుజరాత్‌లో ఇటీవల ముగిసిన 36వ జాతీయ క్రీడలు 2022లో పతకాల పట్టికలో అగ్రస్థానంలో నిలిచారు. సర్వీసెస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్ (ఎఆఐ) ఆధ్వర్యంలోని భారత త్రివిధ సాయుధ దళాల జట్టు సాయుధ దళాల అత్యుత్తమ సంప్రదాయాల వారసత్వం తో , క్రీడలలో అసాధారణమైన ధైర్యాన్ని, నైపుణ్యాన్ని మరియు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, జాతీయ క్రీడలలో రాజా భలేంద్ర సింగ్ ట్రోఫీలో గర్వించదగిన విజేతలుగా నిలిచారు.రాజా భలేంద్ర సింగ్ ట్రోఫీ మొత్తం ఛాంపియన్‌లకు అందిస్తారు. జాతీయ క్రీడలలో భారత సాయుధ దళాల జట్టుకు ఇది వరుసగా నాలుగో మొత్తం ఛాంపియన్‌షిప్ ట్రోఫీ విజయం. అక్టోబర్ 12, 2022న సూరత్‌లోని పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ఇండోర్ స్టేడియంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ శ్రీ జగదీప్ ధన్‌ఖర్ ప్రెసిడెంట్ ఎస్ ఎస్ సి బీ (ఎఆఐ) ఎయిర్ మార్షల్ కే అనంతరామన్ మరియు ఎస్ ఎస్ సి బీ (ఎఆఐ) గ్రూప్ సెక్రటరీ కెప్టెన్ దినేష్ సూరికి ట్రోఫీని అందించారు. ఎయిర్ మార్షల్ సేవా సిబ్బంది తరపున దేశం కోసం అత్యున్నత త్యాగం చేసిన అందరికీ ట్రోఫీని అంకితం చేశారు. క్రీడాకారుల క్రమశిక్షణ మరియు అంకితభావానికి నిదర్శనంగా ఘనమైన పతకాన్ని సాధించారని సెక్రటరీ క్రీడాకారులను శ్లాఘించారు . ఎస్ ఎస్ సి బీ 1919లో స్థాపించబడింది . ఇది ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ (ఎాం) వ్యవస్థాపక సభ్యులలో ఒకరు. ఈ వారసత్వం కారణంగానే ఎస్ ఎస్ సి బీకి ఇతర రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలతో పాటు జాతీయ క్రీడల్లో పాల్గొనే ప్రత్యేకత ఉంది. ఇండియన్ ఆర్మీ, ఇండియన్ నేవీ మరియు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అనే మూడు సర్వీస్‌లకు చెందిన అత్యుత్తమ అథ్లెట్‌లను ఇంటర్-సర్వీసెస్ స్థాయిలో జాతీయ క్రీడలు మరియు వరల్డ్ మిలిటరీ ఆటల పోటీల కోసం సాయుధ దళాల టీమ్‌లో భాగంగా ఎంపిక చేయడానికి మరియు పోటీ చేయడానికి కఠినమైన ఎంపిక ప్రక్రియ ఉంటుంది.

ఎస్ ఎస్ సి బీ అనేది అన్ని సాయుధ దళాల ఉమ్మడి సంస్థ. ఇది సాయుధ దళాల సహచరత్వం మరియు నైతికత యొక్క అత్యుత్తమ ఉదాహరణలలో ఒకటి. ఎస్ ఎస్ సి బీ నుండి అనేక మంది త్రివిధ దళాల క్రీడాకారులు ఒలింపిక్స్ మరియు ఆసియా క్రీడలతో సహా పలు అంతర్జాతీయ క్రీడలలో పాల్గొని పతకాలు మరియు గౌరవాలను గెలుచుకున్నారు. ఇటీవలి కాలంలో ఎస్ ఎస్ సి బీ యొక్క నిరంతర విజయాలు దేశంలో క్రీడలను ప్రోత్సహించడానికి త్రివిధ సాయుధ దళాల కృషి కి నిదర్శనం.

మునుగోడు తెరాస అభ్యర్థి నామినేషన్‌కు భారీగా తరలిన తెరాస నేతలు

మహబూబాబాద్, అక్టోబర్ 13 (నేటినిజం ప్రతినిధి): ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నాయకత్వంలో మునుగోడు అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నామినేషన్ కు పెద్దవంగర మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య ఆధ్వర్యంలో మండల నాయకులు భారీ ఎత్తున తరలి వెళ్లారు.

ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు శ్రీరాం సుదీర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పాలకుర్తి యాదగిరి రావు, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు జాటోత్ నెహ్రూ నాయక్ ,తొర్రూర్ మాజీ ఎఎంసి చైర్మన్ కేతిరెడ్డి సోమ నరసింహరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు కనుకుంట్ల వెంకన్న, మండల అధికార ప్రతినిధి బానోత్ సోమన్న, తెరాస నాయకులు బొమ్మేరాబోయిన రాజు,సర్పంచ్లు చింతల భాస్కర్, గుగులోత్ పటేల్ నాయక్, ధరావత్ రాజేందర్, రైతు కోఆర్డినేటర్లు పాకనాటి ఉపేందర్ రెడ్డి, మండల పార్టీ ప్రచార కార్యదర్శి పసులేటి వెంకట్రామయ్య, మండల పార్టీ యూత్ అధ్యక్షులు కాసాని హరీష్, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు చిలుక బిక్షపతి,దంతాలపెల్లి రవి, మండల ,మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్రసాని రామూర్తి, నాయకులు జలగం శేఖర్ పాల్గొన్నారు.

ఏడుపాయలలో గంగమ్మ పరవళ్లు.. వనదుర్గా ఆలయం మూసివేత



మెదక్, అక్టోబర్ 13 (నేటినిజం ప్రతినిధి):మెదక్ జిల్లాలోని ఏడుపాయల వనదుర్గా మాత ఆలయం మరోసారి మూతపబడింది. ఏడుపాయలలో గంగమ్మ తల్లి ఉప్పొంగింది.. సింగూరు ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో మంజీరా ఉధృతంగా ప్రవహిస్తోంది. ఆలయం ముందు మంజీరా నది పరవళ్లు తొక్కుతోంది. వనదుర్గాదేవి ఆలయ మండపంలో నుండి నీరు ప్రవహిస్తుంది.. దీంతో ఆలయ అధికారులు తాత్కాలికంగా గుడిని మూసివేశారు. అయితే రాజగోపురంలో అమ్మవారి దర్శనం కల్పిస్తున్నారు. గంగమ్మ తల్లి పరవళ్లను తలకించేం దుకు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో వస్తున్నారు. నిన్న కురిసిన భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగిపొ ర్లుతున్నాయి. దీంతో జలాశయాలకు జలకళ వచ్చింది.. ఏడుపాయల ఆలయ అందాలను తలకిస్తూ భక్తులు ఎంజాయ్ చేస్తున్నారు.

బైక్‌పై వెళ్తుండగా గొంతు కోసిన భార్య.. భర్త పరిస్థితి విషమం

అమరావతి: అక్టోబర్ 13: భర్తను, ఇద్దరు పిల్లలను విడిచి రెండో పెళ్లి చేసుకుని నిర్లక్ష్యం చేస్తున్న భర్తను చంపేందుకు ప్రయత్నించిన మహిళ ఉదంతం నెల్లూరు రూరల్ మండలంలో చోటుచేసుకుంది. లక్ష్మీప్రసన్న అనే మహిళకు భర్త, ఇద్దరు పిల్లలున్నారు. ఆమె వీరిని వదిలేసి మండలంలోని సౌత్ మోపూర్ గ్రామానికి చెందిన ప్రసన్నకుమార్ ను ప్రేమించి మరో పెళ్లి చేసుకుంది. వీరికి ఒక కుమారుడు కూడా జన్మించాడు. అయితే వీరిద్దరి మధ్య మనస్పర్థాలు చోటు చేసుకుంటున్నాయి.

తనను నిర్లక్ష్యం చేస్తున్నాడంటూ ఆమె భర్తపై కక్ష పెంచుకుంది. ఇద్దరు కలిసి నెల్లూరు నుంచి బైక్?పై సౌత్ మోపూరుకు వెళ్తుండగా మొగళ్లపాళెం స్టేడియం సమీపంలో చాకుతో వెనుక నుంచి భర్త గొంతు కోసి అక్కడి నుంచి పారిపోయింది. కిందపడ్డ బాధితుడిని స్థానికులు చికిత్స నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. అతడి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. రూరల్ పోలీసులు లక్ష్మీ ప్రసన్నను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

బాధితులకు రూ.2వేల నగదు, నిత్యావసరాలు అందించాలి.. సీఎం జగన్

అమరావతి: అక్టోబర్ 13:అనంతపురంలోని వరద బాధితులకు తక్షణ సాయంగా రూ.2వేల నగదు, నిత్యావసరాలు అందించాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. అనంతపురంలో కురుస్తున్న భారీ వర్షాలపై సీఎం జగన్ తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వరద కారణంగా నిర్వాసితులైన వారికి అండగా నిలవాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు, వరద తగ్గముఖం పట్టగానే ఆస్తి, పంట నష్టంపై అంచనా వేసి పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

టీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అన్నివర్గాలకు న్యాయం : బడుగుల లింగయ్య యాదవ్

మునుగోడు, అక్టోబర్ 13: టీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. మునుగోడులో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు సముచిత ప్రాధాన్యత దక్కుతుందని తెలిపారు. ఎనిమిది సంవత్సరాలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి మరోసారి కేసీఆరే ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

మునుగోడు ఓటర్లు టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని లింగయ్య యాదవ్ వెల్లడించారు.. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ 2014 లో తనను భారీ మెజారిటీతో ప్రజలు గెలిపించడంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందని తెలిపారు.

మునుగోడు ప్రాంతం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి డిండి ప్రాజెక్ట్ తీసుకొచ్చి తాగు, సాగు నీరు అందిస్తున్నారని అన్నారు. రాజగోపాల్ రెడ్డి స్వార్థ రాజకీయం కోసం ఉపఎన్నిక వచ్చిందని మండిపడ్డారు. తనను మరోసారి గెలిపిస్తే అహర్నిశలు అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.

క్రెడిట్ కార్డు బిల్లుల చెల్లింపు ఆలస్యం.. భారం మోపొద్దని ఆర్బీఐ ఆదేశాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 13: క్రెడిట్ కార్డు బిల్లులు చెల్లింపు గడువు విషయంలో బ్యాంకులకు రిజర్వ్ బ్యాంకు (ఆర్బీఐ) కీలక ఆదేశాలిచ్చింది. గడువు దాటిపోయినప్పటికీ కస్టమర్లపై అదనపు భారం పడకుండా వెసులుబాటు కల్పించింది. ఇలాంటి వారిపై వడ్డీల పేరుతో భారం మోపొద్దని బ్యాంకులకు ఆర్బీఐ సూచించింది. ఆర్బీఐ తీసుకొచ్చిన కొత్త నిబంధన ప్రకారం గడువు ముగిసిన తర్వాత మూడు రోజుల వరకు బిల్లు చెల్లించే వెసులుబాటు ఉంటుంది.

క్రెడిట్ కార్డు బిల్లు చెల్లించే గడువు తేదీని చాలా మంది మరిచిపోతుంటారు. సకాలంలో బిల్లు చెల్లించనివారి నుంచి పెద్ద మొత్తంలో ఆలస్య రుసుంతోపాటు వడ్డీ, ఇతర ఛార్జీలు ఆయా క్రెడిట్ కార్డు జారీ సంస్థలు వసూలు వేస్తుంటాయి. ఇది సిబిల్ స్కోర్‌పైన కూడా ప్రభావం చూపుతుంది. బిల్లు చెల్లింపు గడువును మరిచిపోయిన వారికి వెసులుబాటు కల్పించే నిర్ణయం ఆర్బీఐ తీసుకున్నది.

క్రెడిట్ కార్డు విషయంలో కొత్త నిబంధనలను ఆర్బీఐ ఇటీవల తీసుకొచ్చింది. ఈ నిబంధనల ప్రకారం క్రెడిట్ కార్డు జారీ సంస్థలు, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలకు బకాయి పడిన రోజుల సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. గడువు ముగిసిన 3 రోజుల వరకు కస్టమర్లపై ఎలాంటి అదనపు రుసుం విధించకూడదు. గడువు తేదీ ముగిసిన విషయాన్ని వారికి సమాచారమిచ్చి, ఆ మొత్తాన్ని చెల్లించేందుకు అవకాశం కల్పించాలి. 3 రోజుల తర్వాత కూడా చెల్లించనిపక్షంలో నిబంధనల ప్రకారం అవపరాధ రుసుం, వడ్డీ వసూలు చేయాలి. ఆలస్య రుసుం అవుట్‌స్టాండింగ్ మొత్తంపైనే వసూలు చేయాల్సి ఉంటుంది. ఆర్బీఐ తీసుకొచ్చిన ఈ కొత్త నిబంధనతో కస్టమర్లకు పెద్ద మొత్తంలో వడ్డీ, ఫైన్ చెల్లించే భారం తప్పిపోనున్నది.

కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు : గౌతమ్

ఖమ్మం, అక్టోబర్ 13 (నేటినిజం ప్రతినిధి): ఈ నెల 16న నిర్వహించే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షల సమాచారం, సందేహాల నివృత్తి కోసం కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. సమాచారం, సందేహాల నివృత్తి కోసం టోల్ ఫ్రీ నెం.1077, మొబైల్ నెం. 9063211298 లకు కాల్ చేయాలని ఆయన అన్నారు. గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలు వ్రాసే అభ్యర్థులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కాంట్రాక్టుల కోసమే రాజగోపాల్ రెడ్డి రాజీనామా : మంత్రి ఎర్రబెల్లి

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీగా బందోబస్తు : ఎస్పీ డా.వినీత్.జి

- జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల నుండి పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల కొరకు ప్రత్యేకంగా బస్సుల ఏర్పాటు
- పోలీస్ అధికారుల సమావేశంలో జిల్లా ఎస్పీ

భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 13 (నేటినిజం ప్రతినిధి) : గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ నెల 16వ తేదీన జరగబోయే గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ అధికారులతో ఎస్పీ డాక్టర్ వినీత్.జి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ నియమావళి ప్రకారం పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను అమలు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో ప్రత్యేకంగా పోలీసు నిఘా ఏర్పాటు చేసి జనాలు గుమిగూడకుండా చర్యలు చేపట్టాలని కోరారు. పరీక్షా కేంద్రాలకు దగ్గరలో ఉండే జిరాక్స్ షాపులు, పాన్ షాపులు లాంటి ఇతరత్రా వాటిని ముందుగానే మూసి ఉంచేలా దుకాణదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలోకి అభ్యర్థులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది తప్ప ఇతరులను అనుమతించకూడదని తెలియజేశారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఆ సౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటించాలని కోరారు. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలైన చర్ల, దుమ్ముగూడెం, గుండాల, ఇల్లందు మండలాల నుండి పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల కోసం ఆర్టీసీ యాజమాన్యం సహకారంతో ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేయాలని సూచించారు. హాజరయ్యే అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను గాని, అనుమతిలేని ఇతర వస్తువులను గానీ పరీక్షా కేంద్రంలోనికి తీసుకురాకుండా అవగాహన కల్పించాలని కోరారు. గ్రూప్-1 క్రిమినరీ పరీక్ష సజావుగా సాగేందుకు సమన్వయకర్తగా ఏఆర్ అడిషనల్ ఎస్పీ డి. శ్రీనివాసరావు వ్యవహరిస్తారని తెలియజేశారు.

జర్నలిస్ట్‌పై దాడిని జిల్లా జర్నలిస్టుల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని స్థానిక ఫారెస్ట్ ఆఫీస్ సెంటర్లో మహబూబాబాద్ జిల్లా జర్నలిస్టుల ధర్నా, రాస్తారోకో

మహబూబాబాద్, అక్టోబర్ 13 (నేటినిజం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం, "మన తెలంగాణా"పత్రిక విలేఖరి పల్లె సురేష్ పై ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ దాడికి నిరసనగా నేడు మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని స్థానిక ఫారెస్ట్ ఆఫీస్ సెంటర్లో జర్నలిస్టులు నల్లబ్యాడ్జీలు ధరించి శాంతియుత నిరసన,రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు సంఘీభావం తెలిపి ధర్నాకు మద్దతు పలికిన సీపీఐ నేతలు,విద్యార్థి సంఘాల నేతలు అజయ్ సారథి,పెరుగు కుమార్ ,సాయికుమార్,శశికుమార్.

జర్నలిస్ట్ సంఘాల నేతలు పర్కాల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పల్లె సురేష్ పై దాడిని జిల్లా జర్నలిస్టుల తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే బీట్ ఆఫీసర్ పై తక్షణ చర్యలు తీసుకోవాలని, మరొక్కమారు ఇలాంటి పరిస్థితి ఏ ఒక్క జర్నలిస్ట్ కు రాకుండా ముక్తకంఠంతో ఈ దాడిని ఖండిస్తూ సంబంధిత అధికారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నామని మళ్లీ ఇలాంటి సంఘటనలు జర్నలిస్టుల పై పునరావృతం ఐతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో చుక్కల మధు, రంగా చౌదరీ, ఫయాజ్,చిర్రగోని ఉదయ్ ధీర్, రాంప్రసాద్, గాడిపల్లి శ్రీహరి,వర్మ,కల్లూరి ప్రభా కర్,రాజు, చందు, శెట్టి వెంకన్న,కిరణ్, సతీష్, బోనగిరి శ్రీనివాస్, సుభాని,మహేష్, సాయికుమార్,యస్వంత్, ప్రవీణ్ ,వీరేంధర్ తదితరులు జర్నలిస్టులు, పార్టీల నేతలు,విద్యార్థి సంఘాల నేతలు పాల్గొన్నారు.

నల్లగొండ, అక్టోబర్ 13: మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికలో భాగంగా చండూరు 2, 3వ వార్డులలో రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఒక్కో ఇంటికి వెళ్లి.. ఓటర్లతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? అని ఆరా తీశారు.

ఈ సందర్భంగా మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ.. టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్తాయన్నారు.

మునుగోడు నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేసిందేమీ లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వపరంగా వచ్చిన అభివృద్ధిని కూడా చేయలేకపోయారని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో కూడా ఇక్కడి ఎంపీ, ఎమ్మెల్యే, స్థానిక ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని ధ్వజమెత్తారు.

పైగా ఎన్నికలు ఏడాది కూడా లేని సమయంలో స్వార్థంతో కాంట్రాక్టుల కోసం, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ ఎన్నికలు తెచ్చిన వాళ్ళకు తగిన బుద్ధి చెప్పాలని దయాకర్ రావు సూచించారు. మునుగోడులో పొరపాటున, బీజేపీ గెలిస్తే మోటార్లకు మీటర్లు రావడం ఖాయమన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంది కాబట్టే మోటార్లకు మీటర్లు పెట్టలేదు. మీటర్లు పెట్టమని ప్రధాని మోదీతో బీజేపీ నేతలు స్టేట్‌మెంట్ ఇప్పించాలని డిమాండ్ చేశారు. దమ్ముంటే, ముందు ఆ పని చేసి, ఓట్లు అడగాలని దయాకర్ రావు సవాల్ విసిరారు.

జడ్పీటీసీ కూతురు అంత్యక్రియల్లో పాల్గొన్న గోలి మోహన్

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 13 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండల జెడ్పీటీసీనాగం భూమయ్య కూతురు వస్మిత మృతి చెందగా ఆమె భౌతికకాయానికి గురువారం ఆధ్యగోలి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ గోలి మోహన్ నివాళులు అర్పించారు.వస్మిత అకాల మరణం తీరని లోటన్నారు ఆమె కుటుంబాన్ని ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కలిగించాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నానని,ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అలాగే నియోజకవర్గంలో పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు భూమయ్యను పరామర్శించారు,

మృతిరాలి కుటుంబానికి ఆసరాగా మంత్రి పువ్వాడ

ఖమ్మం, అక్టోబర్ 13 (నేటినిజం ప్రతినిధి): రఘునాదపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన బోడ మగ్తి (60) మృతి పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు.

ఈ మేరకు మంత్రి పువ్వాడ ఆయా కుటుంబానికి రూ.5వేలు ప్రకటించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయా రూ.5వేలను తన వ్యక్తిగత సహాయకుడు సిహెచ్. రవికిరణ్ చేత గురువారం ఆయా కుటుంబానికి అందజేశారు.

తక్షణం స్పందించి తక్షణ ఆర్థిక సహకారం అందించిన మంత్రి పువ్వాడ కు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో నాయకులు తెరాస మండల పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్, మందడపు నరసింహా రావు, ఆత్మ చైర్మన్ లక్ష్మణ్ నాయక్, ఎంపీటీసి రాణి శంకర్ తదితరులు ఉన్నారు.

రాత్రి కే యాత్రి సీజన్ 2ను ప్రారంభించిన హంగామా ప్లే

హైదరాబాద్, అక్టోబర్ 13: ఈ షోలో రెడ్ లైట్ ఏరియాల్లో సెట్ చేయబడ్డ ఐదు ప్రత్యేకమైన నాటకీయ ఎపిసోడ్లు ఉంటాయిదిఈ సంకలనంలో ప్రముఖ నటులు రష్మీ దేశాయ్, శరద్ మల్హోత్రా, శక్తి అరోరా, మోనాలిసా, షెఫాలీ జరీవాలా, అదా ఖాన్, భవిన్ భానుశాలి, అబిగైల్ పాండే, ప్రియాల్ గోర్, మోహిత్ అబ్రోల్, మీరా దేవస్థలే, ఆకాశ్ దబాధే హైదరాబాద్, అక్టోబర్ 2022 : హంగామా డిజిటల్ మీడియా యాజమాన్యంలోని ప్రముఖ ఓటీటీ ఎంటర్టైన్మెంట్ ప్లాట్ఫామ్ హంగామా ప్లే, తన పాపులర్ ఒరిజినల్ ఆంథాలజీ షో, రాత్రి కే యాత్రి రెండవ సీజన్ను ప్రారంభించింది. మొదటి సీజన్లో ప్రేక్షకుల నుండి మంచి సానుకూల స్పందన అందుకున్న నేపథ్యంలో, 'రాత్రి కే యాత్రి 2' సీజన్? రెడ్ లైట్ ఏరియాలలో సెట్ చేయబడిన ఐదు ప్రత్యేకమైన, ఆలోచన రేకెత్తించే కథలతో నడవనుంది. రష్మీ దేశాయ్, శరద్ మల్హోత్రా, శక్తి అరోరా, మోనాలిసా, షెఫాలీ జరీవాలా, అదా ఖాన్, భవిన్ భానుశాలి, అబిగైల్ పాండే, ప్రియాల్ గోర్, మోహిత్ అబ్రోల్, మీరా దేవస్థలే, ఆకాశ్ దబాధే వంటి టెలివిజన్, చిత్ర పరిశ్రమకు చెందిన సమిష్టి తారాగణం ఈ షోకు నాయకత్వం వహిస్తున్నారు. అనిల్ వి కుమార్ దర్శకత్వం వహించిన ఈ షోను హంగామా ఒరిజినల్స్తో కలిసి అనిల్ వి కుమార్ ప్రొడక్షన్స్ నిర్మించింది. ఈ హార్డ్-హిట్టింగ్ ఆంథాలజీ ప్రతి కథ మొదటిసారిగా రెడ్ లైట్ ప్రాంతాన్ని సందర్శించే, అత్యంత అసాధారణ అనుభవాన్ని కలిగి ఉన్న పాత్ర చుట్టూ తిరుగుతుంది. ఈ సీజన్ జీవితంలోని అన్ని రంగాలకు చెందిన పాత్రల సంగ్రహావలోకనాలను అందిస్తుంది. హంగామా డిజిటల్ మీడియా సిఈఓ సిద్ధార్థ రాయ్ మాట్లాడుతూ, "హంగామాలో, ప్రతి కథనంలో గణనీయమైన విలువను జోడిస్తూ ప్రేక్షకులను నిమగ్నం చేసే వినోదభరితమైన మరియు ఆలోచన రేకెత్తించే కంటెంటును రూపొందించడంపై మా దృష్టి కేంద్రీకరించబడింది. 'రాత్రి కే యాత్రి' మొదటి సీజన్ భారీ విజయం సాధించడంతో, ఇలాంటి మరిన్ని ప్రభావవంతమైన కథలను రూపొందించాము అని అన్నారు.

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమం

ఖమ్మం, అక్టోబర్ 13 (నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో తొలిమెట్టు కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని , తొలిమెట్టు ను జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం అమలుపై గురువారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ పాఠశాల విద్యా సంచాలకులు శ్రీ దేవసేన, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా శాఖ కార్యదర్శి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రాథమిక దశలో విద్యార్థుల విద్యా ప్రమాణాలు చాలా తక్కువగా ఉన్నాయని, 75% మంది విద్యార్థులకు పూర్తి స్థాయి ప్రమాణాలు ఉండటం లేదని, జాతీయ సర్వే ప్రకారం దేశంలో చివరి నుండి 3వ స్థానంలో మనం ఉన్నామని తెలిపారు. దేశంలో అనేక రంగాలలో ముందు వరుసలో ఉన్న మన రాష్ట్రం విద్యా ప్రమాణాలో సైతం మంచి ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో, పిల్లల కనీస ప్రమాణాలుపై శ్రద్ధ తో తొలిమెట్టు కార్యక్రమం రూపొందించామని ఆమె అన్నారు. ప్రాథమిక స్థాయి పిల్లలకు అక్షరాలను గుర్తించడం, చిన్న చిన్న వ్యాసాలు చదవడం, బేసిక్ మాథ్స్ తదితర అంశాల పై పిల్లలను భాగస్వామ్యం చేస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధన జరిగే విధంగా కార్యాచరణ సిద్ధం చేయాలని కలెక్టర్ లకు ఆమె సూచించారు. తొలిమెట్టు అమలుకు సంబంధించి 223 జిల్లా ఆర్.పి. (రిసోర్స్ పర్సన్స్), 2818 మండల ఆర్.పీ లకు, 48 వేల ప్రాథమిక దశ ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ అందించామని, 600 పైగా సీనియర్ ప్రధానోపాధ్యాయులకు తొలిమెట్టు మండల నోడల్ అధికారులుగా బాధ్యతలు అప్పగించామని, అక్టోబర్ 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక విద్యార్థులను పరిక్షించి ప్రస్తుత సామర్థ్యాన్ని యాప్ లో పిల్లల ఆధార్ నెంబర్ల వారిగా నమోదు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో కలెక్టర్ లు ఆకస్మిక తనిఖీ నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో తొలిమెట్టు పకడ్బందీగా అమలు చేయాలని, విద్యార్థుల ప్రమాణాలను, పురోగతిని పర్యవేక్షించాలని ఆమె సూచించారు. ప్రతిరోజు పాఠశాలలో తొలిమెట్టుకు సంబంధించి తరగతులను తీసుకునే విధానంలో మార్పులు రావాలని, పిల్లలను ఆకట్టుకునే విధంగా తరగతులు నిర్వహించాలని అన్నారు. ప్రతిరోజు పిల్లలు చదివే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠశాలలో ప్రత్యేకంగా రీడింగ్ పిరియడ్ ఉండాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి జిల్లా నుంచి గ్రంథాలయాల ఏర్పాటు కోసం 150 నుండి 200 పాఠశాలలను గుర్తించాలని కలెక్టర్ లను ఆమె ఆదేశించారు. గ్రంథాలయాల్లో పిల్లల పరిజ్ఞానం పెంచే విధంగా కథలు పుస్తకాలు, బేసిక్స్ అధ్యయన పుస్తకాలు అందుబాటులో పెడతామని అన్నారు. నవంబర్ చివరి నాటికి పాఠశాలల్లో గ్రంథాలయాలను సిద్ధం చేయాలని సూచించారు. రంగారెడ్డి, హైదరాబాద్ మేడ్చల్ జిల్లాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వాలంటీర్లు సైతం భాగస్వామ్యం చేస్తూ పిల్లల ప్రమాణాలు పెంచే విధంగా ప్రణాళిక తయారు చేసామని అన్నారు. 14 జిల్లాలో మెట్రో విధానం ద్వారా ఉపాధ్యాయుల హాజరు నమోదు చేస్తున్నామని , మిగిలిన జిల్లాలో సైతం త్వరలో అమలు చేస్తామని అన్నారు. ప్రైవేటు పాఠశాలల కంటే మన ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్యాప్రమాణాలు, అనుభవం కల్గిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారులు సమన్వయంతో పనిచేసి మార్చి 2023 నాటికి ప్రాథమిక విద్యా ప్రమాణాలో విప్లవాత్మక మార్పులు సాధించాలని విద్యాశాఖ కార్యదర్శి అన్నారు.

అనంతరం రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాలో అమలు చేసి మంచి ఫలితాలు సాధించిన నమునాలను వివరించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ విద్యా శాఖాధికారులతో తొలిమెట్టు పై సమీక్షించారు. జిల్లాలో ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ విద్యా ప్రామాణాలు పెంపొందించుటకు కృషి చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో మండల విద్యాధికారులు, మండల నోడల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ పురోగతిని పర్యవేక్షించాలని సూచించారు. విద్యా ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు ఓపికతో సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, డిఇఓ యాదయ్య, ఈఈ టీఎస్ ఎంఐడిసి నాగశేషు, మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక కళాసంస్థల సమైక్య అధ్యక్షుడుగా దొంగరి లక్ష్మీరాజం

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 13 (నేటినిజం ప్రతినిధి): జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమైక్య చందుర్తి మండల కమిటీ అధ్యక్షులుగా దొంగరి లక్ష్మీరాజం(మల్యాల)ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగేఉపాధ్యక్షులుగా పుల్కం లచ్చయ్య , (మూడపల్లి), గౌరవాధ్యక్షులుగా బుర్రి శంకరయ్య, లింగాల రాజిరెడ్డిలను ,ప్రధాన కార్యదర్శిగా మర్రి మల్లేశం (చందుర్తి), సహాయ కార్యదర్శిగా నర్సుల బాబు (సనుగుల), కోశాధికారిగా దుద్వాల దేవా రెడ్డి (నర్సింగాపూర్), సహాయ కార్యదర్శిగా గడ్డం గోవిందం (ఎన్గల్) ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్లా జిల్లా సంస్కృతి కళ సంస్థల్ల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు యేల్ల పోశెట్టి జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు , సావన పల్లి శ్రీనివాస్, జిల్లా కన్వీనర్, వనం రాజయ్య బుర్రి శంకరయ్య,కీసరి నర్సింగం, వారాల దేవయ్య, ఆడెపు చందు× ఆధ్వర్యంలో చందుర్తి మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది చందుర్తి మండల్ సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య మండల కమిటీ చేసినందుకు జిల్లా వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.దీనికి దొంగరి లక్ష్మీరాజం అధ్యక్షునిగా అయినందుకు ఇక ముందు ఈ సాంస్కృతిక కళా బృందాన్ని ముందుకు తీసుకెళ్తానని అన్నారు జిల్లా సాంస్కృతిక కళా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు యెల్ల పోశెట్టి మాట్లాడూతూప్రాచీన కళలు. గామీణ కళాకారులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించాలని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కళాకారుల కృషి ఎంతోగానో ఉందన్నారు. కళాకారులు గజ్జె కట్టి ఆడి, పాడి ప్రజలను చైతన్య వంతులను చేసిన ఘనత కళాకారులదేనని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం కళాకారులందరిని సమానంగా చూసి ఆదరించాలని వృద్ధ కళాకారులకు పెన్షన్, కళాకారులందరికీ హెల్త్ కార్డులను, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను, ఉచిత బస్

పాసులను ,రైల్వే పాసులను అర్హులైన కళాకారులకు తెలంగాణ సాంస్కృతిక సారధిలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి కళాకారులను అదుకోవాలని అన్నారు.

రేకుర్తి మైనార్టీ బాలికల గురుకులంలో అంతర్జాతీయ విపత్తు నిర్వహణ దినోత్సవం

కరీంనగర్, అక్టోబర్ 13 (నేటినిజం ప్రతినిధి): అంతర్జాతీయ విపత్తుల నిర్వహణ దినోత్సవం సందర్భంగా నగరంలోని 19వ డివిజన్ రేకుర్తి మైనారిటీ గురుకుల బాలికల ఆశ్రమ కళాశాలలో గురువారం విపత్తుల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా విపత్తుల నిర్వహణ అధికారి తగురం వెంకన్న ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలు జరిగే తీరు, వాటి నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు, ఫైర్ అండ్ సేఫ్టీ గురించి విద్యార్థులకు క్షేత్రస్థాయిలో ప్రాక్టికల్ ప్రయోగాలు చేసి చూపించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు తగు సూచనలు చేశారు. విద్యార్థులు చదువుతో పాటు, క్రీడల్లో ముందుండాలని కోరారు. తల్లిదండ్రుల కలలను సాకారం చేసేందుకు, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. విపత్తుల నిర్వహణపై క్షేత్రస్థాయి ప్రయోగాలు చేసి చూపించడంతో అధ్యాపక బృందం, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా జిల్లా విపత్తుల నిర్వహణ అధికారి వెంకన్నను ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాస మోనిక సోనీ, అధ్యాపక బృందం, విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

నోరూరించే పరోటాలు.. 18 శాతం జీఎస్టీ సబబే.. తేల్చేసిన గుజరాత్ అథారిటీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 13: పరోటా.. దీని పేరు చెబితేనే నోరూరుతూ ఉంటుంది. మలబార్/ మిక్స్డ్ వెజిటబుల్/ప్లెయిన్ పరోటా అంటే ఆవురావురంటూ తినేస్తారు.. కానీ ఒక్కక్షణం ఆగండి.. అన్ని రకాల ఆహార ధాన్యాలు, తినుబండారాలు, స్వీట్స్, టిఫిన్స్పైనా జీఎస్టీ విధిస్తోంది కేంద్రం.. ఆ జాబితాలోకి పరోటా కూడా వచ్చి చేరిందోచ్.. ఇక ప్యాకేజ్డ్ పరోటాపైన 18 శాతం, చపాతీపైన ఐదు శాతం జీఎస్టీ విధించడం సబబేనని గుజరాత్ అప్పీలేట్ అథారిటీ ఫర్ అడ్వాన్స్ రూలింగ్ (జీఏఏఏఆర్) ఆదేశాలు జారీ చేసింది. వాడిలాల్ ఇండస్ట్రీస్ దాఖలు చేసిన పిటిషన్ను జీఏఏఏఆర్ తోసిపుచ్చింది.

ఎనిమిది రకాల పరోటా మోడల్స్తోపాటు అదే గోధుమ పిండితో తయారుచేసే చపాతీకి ఐదు శాతం జీఎస్టీ విధిస్తున్నారని వాడిలాల్ ఇండస్ట్రీస్ దాఖలు చేసిన పిటిషన్లో పేర్కొంది. చపాతీతోపాటు పరోటాకు కూడా ఐదు శాతం జీఎస్టీ మాత్రమే వసూలు చేయాలని అప్పీల్ చేసింది. కూరగాయలు, ఉల్లిగడ్డ, మెంతి తదితర ఆకుకూరలు, మసాలా దినుసులను కేవలం టేస్ట్, ఫ్లేవర్ కోసమేనని, అన్ని రకాల పరోటాలు ఒక్కటేనని వాదించింది.

వాడీలాల్ ఇండస్ట్రీస్ వాదనను గుజరాత్ అప్పీలేట్ అథారిటీ ఫర్ అడ్వాన్స్ రూలింగ్ తోసిపుచ్చింది. చపాతీ, పరోటాలను గోధుమ పిండితో తయారుచేసినా.. చపాతీ లేదా రోటీ మాదిరిగా మూడు నాలుగు నిమిషాల్లో రెడీ కాదని పేర్కొంది. అందువల్లే పరోటాలపై 18 శాతం జీఎస్టీ విధించడం సబబేనని స్పష్టం చేసింది. చపాతీ లేదా రోటీ వేడి చేసి తినేయొచ్చునని, ప్రత్యేకంగా ప్రాసెస్ చేయాల్సిన అవసరం లేదన్నది. పిజ్జా బ్రెడ్ కూడా హీట్ అండ్ కుకింగ్ చేసి తినేయవచ్చునని, కనుక దానిపై 5 శాతం జీఎస్టీ సబబేనని పేర్కొంది.

వాడీలాల్ ఇండస్ట్రీస్ అందచేసిన పరోటాలపై వనస్పతి ఆయిల్, బ్రెడ్ ఇంప్రూవర్, పచ్చి బఠానీలు, కాలి ఫ్లవర్, ధనియాల పొడి, యాలకులు, లవంగాలతోపాటు దానిమ్మ గింజలు, క్యారెట్ తదితరాలు వాడాల్సి ఉంటుందని జీఏఏఏఆర్ గుర్తు చేసింది. చపాతీ లేదా రోటీ నేరుగా వేడి చేసి తినేయొచ్చునని పేర్కొంది.

గరిటే తిప్పుతూ గత స్మృతులను నెమరువేసుకున్న మంత్రి ఇంద్రకణ్ రెడ్డి

నల్లగొండ, అక్టోబర్ 13: : మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో బీజీబీజీగా ఉన్న మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి.. గరిటే తిప్పుతూ గత స్మృతులను నెమరువేసుకున్నారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా సర్వేల్ గ్రామంలో నిర్మల్ టీఆర్ఎస్ పార్టీ శ్రేణుల విడిది గృహానికి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వెళ్ళారు.

అయితే అక్కడ వంట చేస్తున్న నిర్మల్ నాయకులు చూసిన మంత్రి? తాను ఎంపీగా ఉన్న సమయంలో స్వయంగా వంట చేసుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. గరిటే తిప్పుతూ.. గత కాలం జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఉదయం టీ నుంచి మొదలు రాత్రి భోజనం వరకు వంట చేసుకుని తిన్న సంగతులను, పార్లమెంట్ క్యాంటీన్ నుంచి పెరుగు తెచ్చుకుని అన్నం తిన్న రోజులను వారితో పంచుకున్నారు.

నేను భారతీయ ముస్లింను, చైనా ముస్లిం కాదు: ఫరూక్ అబ్దుల్లా

ముంబై, అక్టోబర్ 13: జమ్ముకశ్మీర్ మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) చీఫ్ ఫరూక్ అబ్దుల్లా కేంద్రంలోని అధికార బీజేపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. తాను భారతీయ ముస్లింనని, చైనా ముస్లిం కాదని అన్నారు. దేశంలోని ముస్లింల పట్ల కేంద్రంలోని బీజేపీ అసభ్యంగా ప్రవర్తిస్తున్నదని ఆయన ఆరోపించారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) సీనియర్ నేత ఛగన్ భుజబల్ 75వ పుట్టిన రోజు సందర్భంగా ఆ పార్టీ చీఫ్ శరద్ పవార్ నేతృత్వంలో ముంబైలో జరిగిన కార్యక్రమంలో ఫరూక్ అబ్దుల్లా పాల్గొన్నారు. ముస్లిం వర్గాన్ని పూర్తిగా బహిష్కరించాలంటూ ఢిల్లీకి చెందిన బీజేపీ ఎంపీ, యూపీకి చెందిన బీజేపీ ఎమ్మెల్యే ఇటీవల ఆ పార్టీ కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించడంపై ఈ సందర్భంగా ఆయన స్పందించారు.

కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశాన్ని ఒక్కటిగా ఉంచాలని, అందుకే తాను మీతో ఉన్నానని ఫరూక్ అబ్దుల్లా అన్నారు. 'అందరూ వేర్వేరుగా ఉండవచ్చు. కానీ మనమంతా కలిసి ఈ దేశాన్ని నిర్మించగలం. దానినే స్నేహం అంటారు. ఒకరినొకరు ద్వేషించుకోవాలని మతాలు బోధించవు. ఇది హిందుస్థాన్. అందరికీ చెందినది' అని వ్యాఖ్యానించారు. శివసేనకు చెందిన ఉద్ధవ్ ఠాక్రే, గీత రచయిత జావేద్ అక్తర్, ఎన్సీపీ నేత అజిత్ పవార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

BEFORE THE COMMISIONER FOR EMPLOYEES WORKMEN COMPENSATIONER OF LABOUR II, TWIN CITIEST. ANJAIAH BHAVAN, RTC X ROADS, AT:HYDERABAD.
E.C.NO.15 OF 2020
BETWEEN:
Ahmed ,S/o. Maqbool Ahmed,Occ:Labour,R/o.H.No.189-7-427/62 A, Nasheman Nagar, Talab Katta,Hyderabad.
.....Appellant
AND
Nagesh
...Opposite Parties
Nagesh, S/o.Tippanna, Occ:Owner of Vehicle ,R/lo.TQ Bidar Dist.Karnataka.
...Opposite Parties
Please take notice that the above named applicant filed E.C. against you and others for compensation praying that the Hon'Ble court for grant of compensation in favour of the petitioners.The Hon'Ble court posted the above case on **17-10-2022** at **3 P.M.** for your appearance either in person or through an advocate failing which the case will be heard and decided on merits in your absence.
(BY ORDER OF THE COURT)
Sri.Ravi Krishna Kumar,
Advocate
Behind Chermas, Saidabad , Hyderabad.

BEFORE THE COMMISIONER FOR EMPLOYEES WORKMEN COMPENSATIONER OF LABOUR IV, TWIN CITIEST. ANJAIAH BHAVAN, RTC X ROADS, AT:HYDERABAD.
E.C.NO.143 OF 2021
BETWEEN:
Chittari Radha @ Ka pari Radha, W/o.Late Ramulu Kappari Shashi, D/o. Late K.Ramulu. R/o.H.No.9-9-54, Reddy Colony, Saidabad, Malakpet, Hyderabad.
..Appellant
AND
Nawab Mohmad
...Opposite Parties
Nawab Mohmad, S/o.Eshakmiya, A/a:Major,Occ:Bore well Owner,R/o.H.No.1-77, Damarched , Basheerabad, Rangareddy Dist, Telangana .
...Opposite Parties
Please take notice that the above named applicant filed E.C. against you and others for compensation praying that the Hon'Ble court for grant of compensation in favour of the petitioners.The Hon'Ble court posted the above case on **9-11-2022** at **3 P.M.** for your appearance either in person or through an advocate failing which the case will be heard and decided on merits in your absence.
(BY ORDER OF THE COURT)
M.Raman Goud,
Advocate
R/o.H.No.14-83/33/A, Sri Sai Nagar,Phase –II, Balapoor, Hyderabad

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.